ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 16, నవంబర్ 2022 16 పేజీలు



## విద్యా ప్రమాణాలు పెంచేందుకే తొలిమెట్టు


సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ 16లో...




2 లో..

# పువ్వా..పువ్వా.. పూయవే

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :

టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల నెత్తిన బీజేపీ పాలుపోసినట్టయింది. ఉటుందో..ఊడుతుందో తెలియని భయంతో బెంగపెట్టుకున్న టిక్కెట్ల రందిని కమలం పార్టీ తీర్చినట్టయింది. బీజేపీ చేపట్టిన ఆకర్ష్ ఆపరేషన్‌తో ఆ పార్టీకి ఒనగూరే లాభమెలా ఉన్నా టీఆర్ఎస్ నేతలకు మాత్రం అధిష్టానం వద్ద గౌరవం అమాంతం పెరిగిపోయింది. కమలం స్పీడుతో పార్టీ నేతలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడంతో అసంతృప్త నేతలకూ అధిష్టానం నుండి బుజ్జగింపులు ఆరంభమైనట్టు తెలుస్తోంది. ఎర్రజెండాలను తోక పార్టీలంటూ తేలిగ్గా కొట్టిపారేసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం "కలిసే పోదాం ఎన్నియలో" అంటూ స్నేహగీతం అందుకోగా తమ అవసరాన్ని టీఆర్ఎస్ గుర్తించేలా చేసిన పువ్వుపార్టీ అన్ని ప్రాంతాల్లో పూయాలంటూ కామ్రేళ్ళు లోలోన ఆకాంక్షిస్తున్నారు.

- కమలం సాక్షిగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఖుషీ ఖుషీ
- అధికార పార్టీలో నేతలకు అధిష్టానం అగ్రస్థానం
- సిట్టింగ్‌లకే సీట్లు ఖాయమంటూ కేసీఆర్ హామీ
- బీజేపీ వైపు చూడకుండా అధినేత కాలడ్డు
- అసంతృప్త నేతలకూ టచ్‌లోకి పార్టీ పెద్దలు
- కామ్రేళ్ళకూ కలిసొచ్చిన టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ కయ్యాలు

అనుచరగణ సమీకరణలో

# ఆంతర్యమేమి?

అశ్వారావుపేట-ప్రభాతవార్త

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాధించిన రాజకీయ ప్రగతి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరమే లేదు. పార్టీల కతీతంగా ఆయన ప్రజాభిమానాన్ని మూటగట్టుకున్నారు. 1983 వరకూ జలగం వెంగళరావు ప్రభ ముందు మరెవ్వరూ నిలబడలేకపోయారు. ఆ తరువాత ఆయన తనయుడు జలగం ప్రసాదరావుదీ అదే ప్రతిష్ట. తదనంతర రాజకీయ తెరపై సత్తుపల్లి సామ్రాజ్యం మీద తుమ్మల నాగేశ్వరరావు జయపతాకనెగురవేశారు. అది అంత ఆషామాషీగా జరిగింది కాదు. అందుకు ఆయన ఎన్నో కష్టాలు పడ్డారు.



2 లో..

- అర్థంకాని మాజీ మంత్రి తుమ్మల వ్యూహం
- ఆయన సేవల కోసం తపిస్తున్న ప్రజానీకం

దేశానికే మణిహారంగా

# తెలంగాణ వైద్యవిద్య



2 లో..

కొత్తగూడెం, ప్రభాతవార్త:

దేశానికే మణిహారంగా తెలంగాణలో ప్రభుత్వ వైద్య విద్యను, వైద్య సదుపాయాలను కల్పిస్తున్నామని, రాష్ట్ర వైద్య విద్యలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయనానికి ఈ రోజు నాంది పలికామని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనా తరగతులను

- వైద్య విద్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం నేడు ఆవిష్కరణ
- జిల్లా నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యాబోధన తరగతులను ప్రారంభించిన సీఎం

# పువ్వా...పువ్వా..పూయావే

(మొదటి పేజీ తరువాయి..)

టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల నెత్తిన బీజేపీ పాలుపోసినట్టయింది. ఉటుందో..ఊడుతుందో తెలియని భయంతో బెంగపెట్టుకున్న టిక్కెట్ల రందిని కమలం పార్టీ తీర్చినట్టయింది. బీజేపీ చేపట్టిన ఆకర్ష్ ఆపరేషన్‌తో ఆ పార్టీకి ఒనగూరే లాభమేలా ఉన్నా టీఆర్ఎస్ నేతలకు మాత్రం అధిష్టానం వద్ద గౌరవం అమాంతం పెరిగిపోయింది. కమలం స్పీడుతో పార్టీ నేతలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితి రావడంతో అసంతృప్త నేతలకూ అధిష్టానం నుండి బుజ్జగింపులు ఆరంభమైనట్టు తెలుస్తోంది. ఎర్రజెండాలను తోక పార్టీలంటూ తేలిగ్గా కొట్టిపారేసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం " కలిసే పోదాం ఎన్నియల్లో" అంటూ స్నేహగీతం అందుకోగా తమ అవసరాన్ని టీఆర్ఎస్ గుర్తించేలా చేసిన పువ్వుపార్టీ అన్ని ప్రాంతాల్లో పూయాలంటూ కామ్రేళ్ళు లోలోన ఆకాంక్షిస్తున్నారు.

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కలిసొస్తున్నాయి. నిన్నటి వరకూ అధిష్టానం పెద్దల అపాయిట్మెంట్‌కు కూడా నోచుకోని ఎమ్మెల్యేలకు ఇప్పుడు అధిష్టానమే అందుబాటులోకి వచ్చింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం వెలుగులోకి వచ్చిన నాటి నుండి అప్రమత్తమైన టీఆర్ఎస్ తొలుత ఇంటిని సర్దుకొని ఆ తర్వాత బీజేపీ తో సమరానికి సన్నద్ధమవ్వాలని భావిస్తోంది. అందులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలలో అభద్రతా భావాన్ని పోగొట్టేలా సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కెటాయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రాలలోనే ఉండి రానున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని కార్యోన్ముఖులను చేశారు. అయితే జిల్లాలో సగానికి పైగా సిట్టింగ్‌లకు తిరిగి ఛాన్స్ ఉండదని అందరూ భావిస్తున్నా తరుణంలో టీఆర్ఎస్ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం భయపడుతున్న వారికి అభయమిచ్చినట్టయింది. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలపై సీఎం కేసీఆర్ అసంతృప్తిగా ఉన్నట్టు గతంలో వార్తలు వచ్చిన విషయం విధితమే...ఈ నేపథ్యంలో తమ టిక్కెట్లపై బెంగపెట్టుకొని పక్క చూపులు చూస్తున్న కొందరు ఎమ్మెల్యేలకు ఇది తీపి కబురుగా మారింది. అయితే కేసీఆర్‌కు ఉన్నట్టుండి సిట్టింగ్‌లపై ప్రేమ కలగడం వెనక చాపకింద నీరులా దూసుకొస్తున్న బీజేపీ పార్టీనే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. టిక్కెట్లు దక్కవని భావనతో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు బీజేపీ వైపు చూసే అవకాశం ఉండటంతో ముందుగానే పసిగట్టిన అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వడం ద్వారా వారిని కట్టడి చేయగలిగిందని రాజకీయ విశ్లేషకులు భావిసు_్తన్నారు. మరోవైపు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సూచించిన పనులకు నేడోరేపో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా వారి నుండి జాబితా కూడా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో అభివృద్ధి పనులకుగాను నియోజకవర్గాల్లో నిధుల వరద పారనుండటం కూడా ఎమ్మెల్యేలకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. సిట్టింగ్ ఎమ్మెల్యేల కొందరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తమకు అవకాశం దక్కుతుందని ఎదురు చూసిన కొందరు ఆశావాహులకు మాత్రం కేసీఆర్ ప్రకటన చేదు గుళికే అయింది. మొత్తంగా చేజారిపోతుందనుకున్న సీటు తిరగి దక్కించుకున్నామనే ఆనందం కొందరు ఎమ్మెల్యేలలో ఉండగా ఇందుకు కారణమైన బీజేపీ వారికిప్పుడు ఆపద్భాందవిగా మారిందని చెప్పవచ్చు. మరో వైపు మునుగోడు ఎన్నిక వరకూ కమ్యూనిస్టు పార్టీలను ఎడమ కంటితో కూడా చూడని టీఆర్ఎస్‌కు ఇప్పుడు బీజేపీ పుణ్యమాని కామ్రేళ్ళతో కలిసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఫలితంగా పొత్తుల్లో భాగంగా సీపీఐ,సీపీఎం పార్టీలకు సీట్లు కూడా త్యాగం చేయాల్సి రావడం కూడా బీజేపీ పుణ్యంగానే ఉభయ కమ్యూనిస్టులు భావిస్తున్నాయి. అయితే టీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తిరిగి టిక్కెట్‌లు ఇవ్వనున్నట్టు సీఎం ప్రకటించడం కామ్రేళ్ళను కొంత అయోమయంలోకి పడేసినట్టయింది. కాగా ఎన్నికల నాటికి జిల్లాలో అప్పటి పరిస్థితులను బట్టి సిట్టింగ్‌లను బుజ్జగిస్తారా లేక తమ పార్టీ సిట్టింగ్‌లు లేని నియోజకవర్గాలకు కమ్యూనిస్టులను పరిమితం చేస్తారా అన్నది వేచి చూడాలి ్స ఉంది. అదలా ఉండగా గత కొంతకాలంగా పార్టీలో అసంతృప్తిగా ఉన్న సీనియర్ నేతలకు సైతం స్వయంగా సీఎం కేసీఆర్ టచ్‌లోకి వస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీలో తిరిగి వారిని యాక్టివ్ చేసేలా స్పష్టమైన హామీలతో భవిష్యత్‌పై హామీలు ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా చూస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పార్టీలో అమాంతం పెరిగిన గౌరవం, సీనియర్ నేతలలో కేసీఆర్ సంప్రదింపులు, కమ్యూనిస్టులు ఇప్పుడు తోడబుట్టిన వారిలా మారడం ఈ పరిణామాలన్నింటికీ బీజేపీయో కారణంగా కనిపిస్తోంది. దీంతో బయటకు చెప్పలేకపోయినా తమ అవసరాని ్న అధిష్టానం గుర్తించేలా చేసిన కమలంపై కొద్దో గొప్పో తమ పార్టీకి పోటీనిచ్చేలా నిలదొక్కుకోవాలన్న ఆకాంక్ష అందరిలోనూ వ్యక్త మవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

## అనుచరగణ సమీకరణలో ఆంతర్యమేమి?

(మొదటి పేజీ తరువాయి..)

1983లో ఎన్‌టిఆర్ తెలుగుదేశం పెట్టాక, ఈ సిగ్మెంట్‌నుంచి నాగేశ్వరరావు ఆ పార్టీ అబ్యర్ధిగా పోటీ చేశారు. అసలు జలగం కుటుంబం ముందు నిటారుగా నిలబడే మనిషే అప్పటిదాకా లేరనే విషయం ఈనాటి తరానికి చెప్పినా అర్ధంకాదేమో. ఇందాకే అనుకున్నటు్ల అది అప్పటి కాలధర్మం కూడా. అలాంటి రాజకీయ ప్రతికూల పరిస్థితుల్లో ఓ సాధారణ రైతు కుటంబం నుంచి వచ్చిన అతి సామాన్యుడు సత్తుపల్లి నుంచి 1983లో జరిగిన సాధారణ ఎన్నికల్లో జలగం ప్రసాదరావుమీద పోటీ చేశారు తుమ్మల. ఈయనకు ఆరోజు 36వేల 276 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్ధి జలగంకి 42వేల494ఓట్లు వచ్చాయి. 6218ఓట్ల తేడాతో నాగేశ్వరరావు తొలి ప్రయత్నంలో భంగ పడ్డారు. రాష్టమంతా ఈ ఎన్నికల్లో టిడిపి ప్రభంజనం గంగవెర్రులెత్తగా, సత్తుపల్లి మాత్రం జలగం కుటంబాన్ని వదలుకోలేకపోయింది. ఈ దెబ్బ తుమ్మల ఆర్ధిక స్థితిమీద తీవ్ర ప్రభావం చూపించిందని అంటుంటారు. ఐతే ఈ ప్రభుత్వం ఐదేళ్ళు ఉండలేదు. కొద్దిరోజుల్లోనే మధ్యంతర ఎన్నికలు వచ్చిపడ్డాయి. బహుశా తుమ్మల అదృష్టం కోసమేనేమో ఈపర్యవసానమని అనిపిస్తుంది. 1984లో "మిడ్‌టెర్మ్‌పోల్" తప్పలేదు. నాటి అనివార్యకారణాలతో జలగం కుటంబం స్థానంలో, లక్కినేని.జోగారావు కాంగ్రెస్ అబ్యర్ధిగా బరిలోకి రావడంతో, తుమ్మల పని తేలికైంది. తెలుగుదేశం అబ్యర్ధిగా ఈయనకు 49వేల990 ఓట్లు, అలానే జోగారావుకి 46వేల172ఓట్లు పడ్డాయి. ఇంకేముంది నాగేశ్వరరావు దశతిరిగిపోయింది. 6వేల218ఓట్ల తేడాతో జోగారావుపై విజయం సాధించారు. జలగం కోటని కొట్టిన వీరుడిగా సీనియర్ ఎన్‌టిఆర్ దృష్టిలో పడ్డారు. మంత్రిపదవిని చేజిక్కించుకున్నారు. ఆతరువాత మళ్ళీ 1989లో ఎన్నికలు. అప్పుడు తిరిగి కాంగ్రెస్‌నుంచి జలగం ప్రసాదరావే పోటీలో ఉన్నకారణంగా, తుమ్మల నాగేశ్వరరావు 6429ఓట్ల తేడాతో కాంగ్రెస్ మీద ఓటమిచవిచూడాల్సి వచ్చింది. తదుపరి 1994 నాటి సాధారణ ఎన్నికలు. ఈ సారి సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా మారిన అనేక రాజకీయ సమీకరణల క్రమంలో తుమ్మల నాగేశ్వరరావు జలగం ప్రసాదరావు మీద తొలిసారిగా అంతటి మేరుపర్వతం మీద విజయం సాధించారు. ఈయనకు 74వేల49 ఓట్లు, జలగం కి 66వేల 455ఓటు్ల దక్కడంతో ఏకంగా తుమ్మలకు 8వేల594ఓట్ల ఆధిక్యం ఒళ్ళో పడింది. తన జీవితంలో రెండోసారి ఎంఎల్ఏ అయ్యారు. సారీ..,మంత్రి కూడాను. ఆ తర్వాత 1999 ఎన్నికల సంగతిని చూస్తే,, ఈసారి కాంగ్రెస్‌నుంచి కొత్తగా పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెరమీదకొచ్చారు. ఆయన తుమ్మల ప్రభముందు నిలబడలేకపోయారు. పొంగులేటి ఈ ఎన్నికల్లో కేవలం 56వేల 688 ఓట్లు మాత్రమే తెచ్చుకోగలిగారు. కానీ తుమ్మలకి ఏకంగా 87వేల 717ఓట్లు. అంటే 30వేలకు పైగా తేడాతో తుమ్మల ఘనవిజయం. ఇంకేముంది మ ంత్రిపదవి షరామామూలే. ఆపై 2004లో మాత్రం తుమ్మలకి నాటి కాంగ్రెస్ అబ్యర్ధి జలగం వెంకటరావు చేతిలో రాజకీయ పరాభవం తప్పలేదు. జలగం కి 89వేల 986, తుమ్మలకి 80వేల 450ఓట్లు పడ్డాయి. 9వేలకు పైగా ఓట్ల మెజారిటీతో నాగేశ్వరరావు, జలగం వెంకటరావు చేతిలో ఓటమి పాలయ్యారు. ఇంక 2004 తరువాత సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎస్‌సి లకు రిజర్వ్ కావడంతో ఈ సిగ్మెంట్‌మీద జలగం-తుమ్మల కుటుంబాలు ఆశలు వదలుకోకతప్పలేదు. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే.., తుమ్మల నాగేశ్వరరావు అనే ప్రముఖుడి గతమేమిటో ఈ తరానికి తెలియజెప్పడమే ఇక్కడ మా ఉద్దేశ్యం. ఇది అవసరం కూడా. ఎందుకంటే ఓ 22ఏళ్ళ వయసున్న యువతీయువకులకు ఈ సమాచారం తెలిసే అవకాశం ఉండదు. అందుకనే ఈ డాటాని అందించడం జరిగింది. ఇంకో సంగతేమంటే..,జలగం కుటుంబం తరువాత ప్రజాసేవలో పేరుప్రఖ్యాతులు తెచ్చుకున్న తదనంతర వారసునిగా తుమ్మల నాగేశ్వరరావుకి చారిత్రాత్మక స్థానం దక్కడం నిజంగా ఆయన చేసుకున్న పూర్వజన్మ సుకృతమే. చెబితే పొగడ్త అవుతుందేమోగానీ, తనకు చేతనైనంతలో ప్రజాహితమే ఆయన కోరుకున్నారు. రహదారులు, మంచినీళ్ళట్యాంకులు, ఒకటేమిటి, అన్నింటా ఆయన ప్రగతిని పరుగులు పెట్టించారు. నేటి తరం ఈ గతాన్ని తెలుసుకుని తీరాలి. నిజమే ఇదంతా గతమే. చాలామంది దీనిపై ఆసక్తిని చూపించకపోవచ్చుకూడా. అయినా మేం చెబుతున్నదేమంటే, ఇప్పుడు మళ్ళీ అంతటి మేరుపర్వతం తన బలాన్ని చూపించేందుకు సన్నద్ధమైంది. కారణాలేమైనా కావచ్చు. తుమ్మల వంటి వారి సేవలు ఈనాటి తరానికి కూడా ఉపయోగపడితే అంతకన్నా కావాల్సిందింకేముందనే అభిప్రాయాలు కూడా లేకపోలేదు. ఏ పార్టీలో చేరతారో, ఎక్కడినుండి పోటీ చేస్తారో, అనే మీమాంశ సహజం. ఆయన ఎక్కడున్నా తన సేవలు మాత్రం మళ్లీ కోరుతున్న వారు మాత్రం సాధారణం. తాజా అనుచర సమీకరణ ఎందుకైనా మాకు మేలు జరిగితే చాలనే ప్రజానీకపు భావనలే ఇక్కడ ప్రధానం. అది బిజెపి కోసమా ? కాంగ్రెస్ కోసమా ? లేదా బిఆర్ఎస్ లో నిరి ్వవాదంగా కొనసాగడానికా ? అనేది సామాన్యుడికి అనవసవసరం.

## దేశానికే మణిహారంగా తెలంగాణ వైద్య విద్య





(మొదటి పేజీ తరువాయి..)

సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు, ఆర్అండ్‌బీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, సీఎస్ సోమేష్‌కుమార్, వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి, డీఎంఈ వైద్యశాఖ డైరెక్టర్లు రమేష్‌రెడ్డి, గడల శ్రీనివాసరావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు. 57 సంవత్సరాల ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం 3 ప్రభుత్వ వైద్య కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయని, స్వరాష్ట్ర ఏర్పారటు తరువాత గత ఎనిమిది సంవత్సరాల్లో 12 ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించామని అన్నారు. రాష్టంలో నూతన వైద్య కళాశాలలు ఏర్పాటుతో ఇతర దేశాలకు వెళ్లి వైద్య విద్యను అభ్యసించాల్సిన దుస్థితి తప్పిందని, తెలంగాణ రాష్టంలో ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి చదివే అవకాశం లేకుండా స్వరాష్టంలోనే వారి స్వప్నాలను సాకారం చేసుకునే అవకాశం కల్పించామని సీఎం చెప్పారు. విద్యార్థులు సామాజిక భద్రత, పేదలకు, తెలంగాణ ప్రాంత ప్రజలకు గొప్ప సేవలు అందించాలనే ఉద్దేశంతో మెడికల్ విద్యనభ్యసించి విజయం సాధించాలని, కళాశాలలో వచ్చే చిన్న చిన్న ఇబ్బందులను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. నూతనంగా ప్రారంభించిన వైద్య కళాశాలలను వైద్య మంత్రి, అధికారులు, జిల్లా స్థాయి అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని చెప్పారు.

## నేరాల నియంత్రణలో ప్రజలకు భాగస్వామ్యం

### జనగామలో సీసీకెమెరాల కంట్రోల్‌రూం ప్రారంభించిన సీపీ డా.తరుణ్‌జోషి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నేరాల నియంత్రణలో భాగంగా జనగామ, జనగామ పట్టణ పోలీస్ ఆధ్వరనయంలో పట్టణంలో ప్రజల భాగస్వామ్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీకెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను వరంగల్ పోలీస్‌కమిషనర్ డా.తరుణ్‌జోషి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏరత్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో నేరాల నియంత్రణలో ప్రజలను భాగస్వామ్యం చేయబడుతుందన్నారు. సీసీకెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించడం సీసీకెమెరాల ద్వారానే సాధ్యపడుతుందని, సీసీకెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరం జరిగిన తీరుతెన్నులతో నేరస్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు. అదేవిధంగా నేరదర్యాప్తుకు సీసీకెమెరాలు కీలకంగా ఉంటాయని, ప్రస్తుత రోజుల్లో సీసీకెమెరా నేరాలను నియంత్రించడంలో చాలా కీలకంగా నిలుస్తున్నాయన్నారు.

రానున్న రోజుల్లో జనగామ పట్టణంలో పూర్తిస్థాయిలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ప్రస్తుతం ఏర్పాటు నెలకొల్పబడిన సీసీకెమెరాలను నూనతంగా ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇందుకోసమని ప్రత్యేకంగా పోలీస్ అధికారులను నియమించడం జరిగిందని, ప్రజలు సైతం తమ వ్యక్తిభద్రత కోసం తమ ఇండ్లలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్‌కమిషనర్ తెలిపారు. ఈసందర్భంగా సీసీకెమెరాల ఏర్పాటుకు కృషిచేసిన అధికారులను పోలీస్‌కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం, ఏసీపీలు కొత్త దేవేందర్‌రెడ్డి, రఘుచందర్, జనగామ పట్టణ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఘన్‌పూర్ సీఐ రాఘవేందర్, జనగామ రూరల్ సీఐ సంతోష్,జనగామ ఎస్ఐలు రఘుపతి, శ్రీనివాస్, జీనత్, రుక్మాచారితోపాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుమందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం



చంద్రుగొండ, ప్రభాతవార్త: మండలంలోని రావికంపాడు పంచాయతీ దుబ్బతండా గ్రామానికి చెందిన 43 ఏళ్ల గిరిజన రైతు బానోత్ బాలు పోడు భూమి సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో హల్‌చల్ చేసి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. గిరిజన రైతు బాలు పోడుభూమి సాగు చేసుకుంటున్నాడు. ఈ విషయంలో అధికారులు సర్వే చేయకుండా జాప్యం చేస్తున్నారని పంచాయతీ కార్యాలయానికి వచ్చి సెక్రటరీ కిరణ్‌తో గొడవ పడ్డాడు. పురుగుమందు తాగి ఆతన్మత్య చేసుకుంటున్నాడని చెప్పి పురుగు మందు తాగాడు. అక్కడే ఉన్న పలువురు బాలుని చంద్రుగొండ పీహెచ్‌సీకి తీసుకురాగా మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. పంచాయతీ సెక్రటరి కిరణ్‌ను వివరణ కోరగా... పంచాయతీ కార్యాలయానికి పురుగుమందు డబ్బాతో వచ్చిన బాలు తనపై కొంత మందు పోసుకొని, అనంతరం మందు తాగాడని, అక్కడే ఉన్న వారంతా అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. అతనికి ఉన్న పోడుభూమి రెండెకరాలు సర్వే చేశామన్నారు. వేరేవారి సాగులో ఉనన పోడు భూమి తనదేనని దాన్ని సాగు చేసి తన పేరు రాయాలని ఒత్తిడి తెస్తున్నాడని, గ్రామంలో విచారిస్తే ఈ భూమి బాలుకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. దీంతో ఈ భూమి సర్వే చేయలేదని, ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

# అయ్యప్ప క్షేత్రంలో నిత్య అన్నదానం



**27వ మండల పూజ మహోత్సవాలు**

వైరా,నవంబర్15,ప్రభాతవార్త: వైరాలోని శాస్త్రనగర్‌లో ఉన్న శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో 27 మండల పూజా మహోత్స వాలు 17వ తారీఖు గురువారం నుండి ఈ నెల27వ మంగళవారం వరకు అయ్యప్ప స్వామి వారికి సువర్ణ పుష్పార్చన పూజలు, మాల ధరించిన అయ్యప్పలకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ తెలిపారు. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమానికి అయ్యప్పలకు 100 మందికి రూ.2518లు, 50 మందికి రూ.1258లు, 20మంది అయ్యప్పలకు రూ.658లు, 10మందికి రూ.318లు భక్తులు అందించాలని, ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదానం నిర్వహిస్తామని చైర్మన్ వెంకటకృష్ణ తెలిపారు. ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో 17వ తారీఖు నుండి 27వ తారీఖు వరకు 41 రోజులు ప్రతి బుధవారం ఉదయం 11 గంటల నుంచి భజన కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు పడిపూజ కార్యక్రమం, 30వ తారీఖు బుధవారం ఉదయం 8.30 గంటల నుండి స్వామి వారికి నదీ స్థానం, దేవాలయం నుండి వైరా నదికి ఊరేగింపుగా వెళ్లి నదీ స్థానం జరుగుతుందని తెలిపారు. 41 రోజులు మండల పూజల్లో మహాభిషేకానికి రూ.2118లు చెల్లించాలని, భక్తులకు 6 దేవాలయాల్లో వారి గోత్రనామాలతో పూజలు జరుపుతామని తెలిపారు. ఈ నెల30వ తారీఖున సాయంత్రం 5ంటల నుండి 108 మంది కన్య స్వాములతో నగర సంకీర్తన స్వామి వారికి పట్టణంలో ఊరేగింపు నిప్పుల మీద నడక హోమగుండం ఉంటామని రాత్రి 10 గంటలకు పడిపూజ మాల ధరించిన అయ్యప్పలకు అల్పాహారం నిర్వహిస్తామని వెంకటకృష్ణ తెలిపారు. కావున భక్తులు స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి



సుజాతనగర్, నవంబర్ 15 - ప్రభాతవార్త: మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన వజ్జా శ్రీను (30) తాపీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన శ్రీను సోమవారం రాత్రి మద్యం సేవించి సుమారు రాత్రి 7.30 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో మంగళవారం ఉదయం చుట్టుపక్కల వారిని, తెలిసిన వారిని విచారించగా ఆచూకి తెలియరాలేదు. ఇంతలో నర్సింహాసాగర్ పంచాయతీ గద్దలబోడు గ్రామం వద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సమాచారం తెలియడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని చూడగా మృతి చెందింది తమ కుమారుడు శ్రీను అని తల్లిదండ్రులుగుర్తించారు. అతని మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని, మద్యానికి బానిసైన శ్రీను మద్యం మత్తులో చెరువులో పడి మృతి చెంది ఉంటాడని తండ్రి వజ్జా లక్ష్మయ్య సుజాతనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# చిన్నారికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం; ప్రభాతవార్త : కస్తూరిబా బాలికల పాఠశాలలో డైలీవేజ్ వర్కర్‌గా పనిచేస్తున్న మడకం లక్ష్మీ మనువరాలు జ్ఞానశ్రీ పుట్టికతో మోర్చ వ్యాధితో బాధపడుతూ శారీరక వైఖల్యంతో అనేక ఇబ్బందులు పడుతుండగా బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ ప్రతినిధులు ఆ చిన్నారికి రూ.2వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. చిన్నారి తల్లిదండ్రులు మనస్పర్ధలతో విడిపోగా అంగవైఖల్యంలో ఉన్న పాపను లక్ష్మీ తన వద్దనే ఉంచుకుని పెంచుతుంది. నెలవారి ఫిజియోథెరఫికి సుమారు రూ.6వేలు ఖర్చు అవుతుందని అంతస్థోమత లేక తన వద్ద లేకపోవడంతో దాతల సహకారాన్ని కోరుతున్నానని ఆమె విలేకర్లకు తెలిపింది. సహాయం చేసే దాతలు 9502087430 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.





ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడి రాజేష్, టిఆర్ఎస్ యువజన నాయకులు లంక శివ, గ్రామస్తులు భద్రయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలకోటలో చిత్రలేఖనం పోటీలు



బోనకల్, నవంబర్ 15, ప్రభాతవార్త : నేటి బాలలే రేపటి ఫౌరులని ప్రధానోపాధ్యాయున్ని సంగీత సునీత మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని కలకోట ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని బాలబాలికలకు చిత్రలేఖన పోటీల నిర్వహణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి వారిలో సృతజనాత్మక వెలికి తీసి భవిష్యత్తులో ఉన్నతులుగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ఆ కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆమె అన్నారు. సర్పంచ్ యంగల దయామణి మాట్లాడుతూ.... చిత్రలేఖన పోటీలు నిర్వహించటం వల్ల పిల్లలలోని జ్ఞానాత్మక శక్తిని మెరుగుపరచడమే కాకుండా మానసిక చలనాత్మక రంగాన్ని వృదినద చెదించవచ్చని ఆమె అన్నారు. అంతే కాక ఉహాతీత శక్తిని పెంపొందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యంగల దయామణి, ప్రధానోపాద్యాయిని సంగీత సునీత, ఉపాధ్యాయులు జ్ఞాని కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రభాకర్‌రావు, ఎఫర్ట్ సంస్థ కలకోట సెంట్రల్ ఇన్‌చార్జీ తోటపల్లి మౌనిక, ఎస్ఎంసి చైర్మన్ రత్నాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇల్లెందులో తుమ్మల జన్మదిన వేడుకలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు జన్మదిన వేడుకలను ఇల్లెందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తుమ్మల జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కనగాల పేరయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, ప్రభునాథ్‌యాదవ్, సదానందం, శ్రీనివాస్, రాజేందర్, సాయిశంకర్, కోటేశ్వర్‌రావు, బాలరాజులు తుమ్మల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా తుమ్మల జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు. అహర్నిశలు ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టి వాటిని పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు, వంతెనలను నిర్మించి ప్రజల మనస్సులో చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. తుమ్మల ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజా సేవలో మరిన్ని దశాబ్దాలు ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఊరేసుకొని యువకుడు మృతి



ముదిగొండ,నవంబర్ 15, ప్రభాతవార్త : మండలంలోని వల్లబి గ్రామంలో యంద్రతి ఉపేందర్ (30) అనే యువకుడు కుటుంబ కలహాలతో మంగళవారం తన నివాసంలో ఫ్యానుకు ఊరేసుకొని మృతి చెందినట్లు తమ బంధువులు ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ముదిగొండ ఎస్సై తోట నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల స్థాయి వాలీబాల్ పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. జిల్లా ఎస్పీ డా.జీ.వినీత్ సూచనలతో భద్రాచలం ఏఎస్పీ డి.రోహిత్‌రాజ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ఈ నెల 18వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల క్రీడాకారులు తమ టీం పేర్లను ఈ నెల 17వ తేదీ లోపు అందజేయాలని విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు పూర్తి సమాచారం కోసం దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ 9502492722, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ 9948934310, కానిస్టేబుల్ తిరుపతి సెల్ నెంబర్ 9700084044లను సంప్రదించాలని సీ.ఐ తెలిపారు.

## అందరి మదిలో చెరగని ముద్ర కృష్ణదే

కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త: తెలుగు చలన చిత్ర రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అల్లూరి సీతారామరాజు ఒక విప్లవ యోధుడు చరిత్రను తెరకెక్కించి సినీ కార్మికులకు చేదోడుగా ఉంటూ మంచి మనస్సున్న మనిషిగా కథానాయకుడుగా అందరి హృదయాలలో గూడు కట్టుకున్న "సూపర్ స్టార్ కృష్ణ" మృతి పట్ల వికాస వేదిక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, కవులు, కవయిత్రులు, అధికార ప్రతినిధులు జిల్లా శాఖ, వికాస వేదిక సాహిత్య, సాంస్కృతిక , సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు భూక్యా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు, అధికార ప్రతినిధులు కొత్తపల్లి కృష్ణారావు, కొంపెల్ల రామయ్య, ఆంగోతు జయవాసు, గుడిసె వంశీబార్గవ్, యడవల్లి శైలజ, గాజుల భారతి, మలిశెట్టి కృష్ణమూర్తి, గరిడేపల్లి శోభనాద్రి, హలావత్ సీతలానాయక్, రేళ్ళ శ్రీనివాస్, మోదుగు గోవిందు మంగళవారం తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నట శేఖర సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాప సూచకంగా శ్రద్ధాంజలి ఘటించారు. వికాస వేదిక అధికార ప్రతినిధి కొత్తపల్లి కృష్ణారావు, వికాస వేదిక గౌరవాధ్యక్షులు సాధనాల వెంకటస్వామినాయుడు, సంస్థ అధ్యక్షులు భూక్యా సత్యనారాయణ తదితరులు ఆయన సేవలను కొనియాడారు.




## వాహనాలకు నెంబర్‌ప్లేట్‌లు ఉండాలి

**-ఏఎస్పీ రోహిత్‌రాజ్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మంగళవారం రోజున ఏఎస్‌పీ భద్రాచలం రోహిత్ రాజ్ వారి ఉత్తర్వుల ప్రకారం ట్రాఫిక్ ఎస్సై మరియు తన సిబ్బందితో కలిసి నంబర్ ప్లేట్ లేకుండా తిరుగున్న 40 ద్విచక్ర వాహనములను సీజ్ చేసి అట్టి వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ.. వాహనాలకు తప్పనిసరిగా నెంబరు ప్లేట్ కలిగి ఉండాలని లేనిచో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులకు తప్పకుండా సరైన వాహన పత్రాలు, హెల్మెట్, నెంబర్ ప్లేట్, లైసెన్స్ కలిగి ఉండాలని,మద్యం తాగి వాహనం నడపరాదు అని, మైనరులకు వాహనాలు ఇవ్వరాదు అని అన్నారు. ఇట్టి కార్యక్రమం నందు ట్రాఫిక్ ఎస్ఐ పివిఎన్ రావు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో యువత కీలక పాత్ర పోషించాలి

**-టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షులు గోనెల నాని అధ్యక్షతన నకిరిపేటలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ .. భవిష్యత్తు రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా తెరాస జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం మండల యూత్ ఇంచార్జ్ హర్షనాయుడు మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికల్లో కాంతారావుని అత్యధికమైన మెజార్టీతో గెలిపించి మంత్రి స్థానంలో చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నకిరిపేట గ్రామకమిటీలో అధ్యక్షులుగా కిలవత్ శివా, ప్రధాన క్యాదర్శి సీలం వెంకటేష్, ఉపాధ్యక్షులు బానోత్ కృష్ణ, దాసరి శ్రీనాథ్, సెక్రటరి బానోతు కిట్లు, జాయింట్ సెక్రటరీలు మడకం ఆనంద్, లకావత్ స్వామీలను గ్రామ యువత మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగంది. ప్రధాన కార్యదర్శి యడమకంటి సుధాకరరెడ్డి, మండల ప్రచార కార్యదర్శి తోకల సతీష్ పాల్గొన్నారు.



## శ్రీరామ నృత్యాలయ విద్యార్థులకు బహుమతుల పంట

**-ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్న వైనం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచల పుణ్యక్షేత్రంలో బాలల దినోత్సవం సందర్భంగా మూడు రోజులు అట్టహాసంగా జరిగిన బాలోత్సవంకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం వేలాది మంది చిన్నారులు పాల్గొని తమ ప్రతిభలను కనబరిచారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం, అవార్డ్ టీచర్స్ అసోసియేషన్, బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బాలోత్సవాలలో భరతనాట్యం, కూచిపూడి, ఏకపాత్రాభినయంతో పాటు అనేక అంశాలుపై పోటీలు నిర్వహించారు. కాగా భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీరామ నృత్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం నృత్యానికి జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాలలో



ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. ముఖ్యంగా లవ కుశ చిత్రం నుండి రామ కథను వినరయ్యా అంటూ రామాయణ గాథను తెలిపే పాటకు చిన్నారులు నృత్యంకు ప్రేక్షకులు నీరాజనాలు పలికారు. ఈ పాటకు నర్తించిన చిన్నారులు వైష్ణవి, ఇ.షాత్వికలకు ప్రథమ బహుమతి లభించింది. బో.. శంభో అనే పాటకు నిత్యశ్రీ, హరినాక్షి అనే చిన్నారులు శివ పార్వతులుగా వారి నృత్యం అద్భుతం. అన్నమయ్య సంకీర్తన పలుకే బంగారామాయనా అంటూ శర్వాని, లక్ష్మి పూజిత, శ్రీనాగవల్లి, సుచిత్ర, రుత్విక, విహారిక నృత్యం చూపరులను అలరించింది. భద్ర శైల రాజమందిర అను కీర్తనకు నూతన, వైభవి, శ్లోక, శాన్వి, రిషిత, సిరి, అభినయం, అమోఘం, జాతీయ స్థాయిలో జరిగిన ఆట బాలోత్సవంలో ప్రతిభ చూపించిన తమ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకోవడం ఆనందంగా ఉందని, భరత నాట్యం, కూచిపూడి నాట్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడమే నా ధ్యేయం అని శ్రీరామ నృత్యాలను శిక్షకురాలు గురువు భాగ్యశ్రీసాయి పేర్కొన్నారు. జాతీయ స్థాయి బాలోత్సవంకు భద్రాద్రి వేదిక కావడం సంతోషంగా ఉందని, ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టిన ఆట జాతీయ అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనేతరుల పోడు భూములు హక్కులు రద్దు చేయాలి -ఏఎస్‌పీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జల్, జంగిల్, జమీన్ హక్కుల పోరాట యోధుడు భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్ర ప్రాంతం పురుషోత్తపట్నం, దమ్మక్కగూడెంలో ఏయస్‌పీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా భగవాన్ బిర్సాముండా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి జాతీయ ఆదివాసీ స్వాభిమాన దినోత్సవం నిర్వహించి, కార్యాలయం నుండి భద్రాచలం ఐటిడిఏ వరకు ర్యాలీ ప్రదర్శనగా చేరుకొని ఐటిడిఏ వద్ద బైటయించి ఏపీఓ జనరల్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల కుట్రల కారణంగా ఏజెన్సీలో ఆదివాసీలకు దక్కాల్సిన అటవీ హక్కుల చట్టం గిరిజన ఇతరులకు చుట్టంగా మారిందని, చట్టంలోని లోపాలను అవకాశంగా తీసుకొని గిరిజనేతరులు యధేచ్ఛగా అటవీ భూమిని స్వాదీన పరుచుకొని అడవిలో విధ్వంసం అలాగే ఆదివాసీ చట్టాలు తుంగలో తొక్కుతున్నారు. గిరిజన ఇతరుల



కుట్రలను ప్రభుత్వాలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. అలానే వలస లంబాడీలకు జారీ చేసిన అక్రమ ఏజెన్సీ సర్టిఫికెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముంపు మండలాలలో చదువుకున్న తెలంగాణ విద్యార్థులకు స్థానికంగా ఏజెన్సీ సర్టిఫికెట్లను జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలానే ఏకలవ్య మోడల్ స్కూల్లోనూ గిరిజన గురుకుల పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ నంతా కూడా స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలని, భద్రాచల దేవస్థానం భూములను పోలవరం నిర్వాసితులకు కేటాయించాలని భద్రాచలం ఐటిడిఏ తరపున దేవదాయ శాఖకు నివేదించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల ఉద్యోగ నియామకాల కోసం ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టాన్ని రూపొందించాలని, భద్రాచలం ఏరియా హాస్పిటల్ సమీపంలో ఉన్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివాసీ సాంస్కృతిక విభాగం గోటుల్ గోండ్వానా అధ్యయన కేంద్రం స్థలంలో పోలీసుల జోక్యం నివారించాలని, తెలంగాణ ప్రాంతంలో గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి పునరావాసాన్ని పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షులు ఉయిక శంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్యదొర, సమన్వయ కర్త మడివి నెహ్రూ, ఏఎస్ఆర్ ఏవిఎస్‌పి జిల్లా అధ్యక్షులు కుంజ శ్రీను, భద్రాచలం ఇంచార్జి ఉమ్మల దుర్గారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పూణెం రమణబాబు, వేలాదిగా ఆదివాసీ ప్రజానీకం పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని సుబ్బంపేట, ఉప్పరిగూడెం గ్రామపంచాయతీల గిరిజనులు ఇటీవల జరిగిన పోడు సర్వేలో తమ భూములు నమోదు చేయలేదని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారు. చర్ల మండలం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య మంగళవారం దీక్ష శిభిరాన్ని సందర్శించి నిరసన దీక్ష చేపట్టిన గిరిజనులతో మాట్లాడారు. వెంటనే తహసిల్దార్ భరణిబాబును శిభిరం



వద్దకు పిలిపించి గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. దీక్ష శిభిరంలో కూర్చున్న వారికి ఎమ్మెల్యే నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. అనంతరం పెద్దమిడిసిలేరులోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు 100 శాతం సబ్సిడీతో మంజూరైన సుమారు



రూ.8,40వేల చేప పిల్లలను తాలిపేరు జలశయంలో విడుదల చేశారు. అనంతరం చిన్నమిడిసిలేరులో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సీత కుమారుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో ఆయన వాళ్ళ ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల దళిత బంధు పథకం ద్వారా మంజూరు 22 మంది లబ్ధిదారులకు ఎస్టేట్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. అక్కడి నుండి ప్రభుత్వ జూనియర్‌కు చేరుకుని గిరిజన అభివృద్ధి శాఖ ద్వారా సుమారు రూ70లక్షల విలువతో మంజూరైన కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశిలంచి ప్రారంభించారు. గత ఏడాది ప్రభుత్వ జూనియర్‌లో విద్యనభ్యసించి ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భరణిబాబు, ఎంపీపీ కోదండరామయ్య జడ్పీటీసీ శాతం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపుదుర్గాప్రసాద్, బందారు రామకృష్ణ, ఆవుల విజయభాస్కర్‌రెడి, విజయ భాస్కర్‌నాయకులు, అలవాలు, బాలు, భద్రం, పండు, సన్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో కళలు, కళాకారులకు మెండుగా ఆదరణ

*-మధిరలో 25వ జాతీయ స్థాయి బాలోత్సవ్ - 2022-కార్యక్రమాల్ని ప్రారంభించిన లింగాల*



**మధిర, నవంబర్ 15, ప్రభాతవార్త :**

కళలకు కళాకారులకు పుట్టిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో ఎప్పటికి ఈ రంగాన్ని ప్రజలు ఆదరిస్తూనే ఉంటారని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బంజారా కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో రామభక్త సీతయ్య కళా పరిషత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 25వ జాతీయ బాలోత్సవ్-2022ను ముఖ్య అతిథిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్ళుగా మధిరలో కళారంగాన్ని కళాకరులను ప్రోత్సహించే విధ:గా రంగస్దల కళాకారులు, సంస్ధలు కళా పరిషత్‌లు పలు ప్రదర్శనలు పోటీలు కార్యక్రమాలు నిర్వహించడం కళామా తల్లికి వారు ఇసునతన్న గౌరవానికి చేసునతన్న సేవకం నిదర్శనమని పేర్కొన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తూ ఇతర ప్రాంతాల్లో ఎక్కడ కళారంగ కార్యక్రమాలు జరిగినా వాటిలో పాల్గొని మన మధిరకు అవార్డులు తీసుకొనునతన్న కళాకారులకు మధిర ప్రజలు ప్రోత్సహిస్తూ అండగా ఉంటూ వస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో మదిరకు చెందిన రామభక్త సీతయ్య కళా పరిషత్ నిర్వాహకులు 25ఏళ్ళుగా బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళాపరిషత్ ఆధ్వర్యంలో ముద్రించిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పుతుంబాక కృష్ణప్రసాద్, బాబూరావు (బాట్ల), ఎంపీపీ మెండెం లలిత, మాజీ మార్కెట్ కమీటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, సహాప్రజా ప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

**- అలరించిన కళాకారుల ప్రదర్శనలు....**

జాతీయ బాలోత్సవ్ - 2022 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన పోటీలలో శాస్త్రీయ జానపద విభాగాలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం కొత్తగూడెం, సత్తుపల్లి, పాల్వంచలతో పాటు వరంగల్, నర్సరావుపేట, ద్రాక్షారామం, విస్సన్నపేట, ఏలూరు, జంగారెడ్డిగూడెం, జగ్గయ్య పేట, నందిగామ ప్రాంతాల నుండి 42గ్రూపులు 78శాస్త్రీయ 56జానపద విభాగాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనల అనంతరం వారికి ప్రోత్సాహక బహుమతులు నిర్వాహకులు అందజేశారు. ఈ పోటీలు బుధవారం కూడా కొనసాగనున్నాయి.

# పిల్లలకు ఎపర్ట్ సంస్ధ చిత్రలేఖన పోటీలు

**బోనకల్, నవంబర్ 15, ప్రభాతవార్త :**

ఈ నెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రై సంస్ధ సహకారంతో ఎఫర్ట్ సంస్ధ మండలంలో ఉన్న 10 హైస్కూల్‌ల నందు ఆర్ట్, క్రాఫ్ట్ కాంపిటీషన్ నిర్వహించింది. కెవీఎం జడ్పీఎస్ఎస్ ఆళ్ళపాడు హైస్కూల్ బాలల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కాంపిటీషన్ జరిపింది. పిల్లలకు వారి యొక్క హక్కులు. వారి కోసం పనిచేస్తున్న హెల్ప్ లైన్ నెంబర్లు అదే విధంగా వారి కోసం పనిచేసే వివిధ రకాలైన వ్యక్తులను డ్రాయింగ్స్ గీసే విధంగా పోటీ పెట్టారు. ఈ డ్రాయింగ్స్ పక్కనే ఒక చార్ట్‌ను అంటించి ఆ చార్ట్ పై వచ్చిన అతిథుల యొక్క సంతకాలను, పిల్లల యొక్క



సంతకాలను సేకరించి పిల్లల్లో అవగాహన కల్పించారు. ప్రతి స్కూలు నుండి మొదటి, రెండవ డ్రాయింగ్‌లను సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా సెలెక్ట్ చేసిన వారందరిని రేపు జరగబోయే మండల స్ధాయి ఆర్ట్ కాంపిటీషన్‌లో వారికి వేరే పోటీ నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలో మైడ్రీమ్స్ స్కూల్ అనే కాన్సెప్ట్‌తో పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కాంపిటీషన్ నిర్వహించి మండల స్ధాయిలో గెలిచిన, ఈ పోటీల్లో పాల్గొన్న పిల్లలందరికీ బహుమతులు ప్రధానం చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్రి తిరుపతిరావు, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం ఎపెర్టు సంస్ధ సభ్యులు నర్సమ్మ, పీఈటీ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

**బోనకల్, నవంబర్ 15, ప్రభాతవార్త :**

భవన నిర్మాణ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడనాడాలని భవన నిర్మాన కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్‌కె ఖాదర్‌బాబా (బుజ్జి), సీఐటీయు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మికుల నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అధికారంలోకి వచ్చాక వారిపై వివక్షత చూపుతున్నారని , పెట్రోల్, డీజీల్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ఇప్పటి వరకు ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 10వేలు



ఇవ్వాలని, 60సంవత్సరాలు పైబడిన భవన నిర్మాన కార్మికులందరికి నెలకు రూ. 6వేలు పింఛన్ మంజూరు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు డబుల్ డెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాన కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్‌కె ఖాదర్ బాబా (బుజ్జి) మాట్లాడుతూ.... తక్షణమే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోరునడ నుండి అమలు కాకుండా అడ్డుకుంటున్న మెమోను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు చేయవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గుంటి శ్రీనివాసరావు, ఎస్‌కె మీరాసా, పరసగాని శ్రీను, భూక్యా శ్రీను, మురళి,గోపి, ఎం లక్ష్మణ్, ఎన్ శ్రీను తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ముగిసిన పోడు భూముల సర్వే ప్రక్రియ

## 767 మంది రైతుల భూములు సర్వే

**కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో పోడు భూముల సర్వే ప్రక్రియ ప్రశాంతంగా విజయవంతంగా ముగిసిందని ఎంపీడీవో పీవీఎస్ గుప్తా, ఎంపీవో జీవీఎస్ మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని జాస్తిపల్లి, కామేపల్లి, కెప్టెన్ బంజర, లాల్యతండా, ముద్దుపల్లి, ముచ్చర్ల, రామకృష్టాపురం, ఊట్కూరు పంచాయితీలకు చెందిన 764 మంది సాగుదారులు ధరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వేను క్షేత్ర స్ధాయిలో నిర్వహించి పూర్తి చేయడం జరిగిందన్నారు. 8పంచాయితీలలో 478మంది గిరిజన, 296మంది ఇతర రైతులు మొత్తం 774మంది సర్వే కోసం ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. 767మంది దరఖాస్తుదారుల భూములను పంచాయితీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ఎఫ్ఆర్సీ కమిటీ, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, సాగుదారుల భాగస్వామ్యంతో సర్వేను నిర్వహించి పూర్తి చేయడం జరిగిందన్నారు. సర్వే విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృజ్ఞతలు తెలిపారు.




## నాలుగు రోజులు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మధిర, నవంబర్ 15, ప్రభాతవార్త :**

మధిర సబ్ డివిజన్‌కు విద్యుత్ సరఫరాను అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేస్తుననన లైన్ల అనుసంధాన ప్రక్రియ నేపధ్యంలో బుధవారం నుండి నాలుగు రోజుల పాటు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని ఏడిఈఎం అనురాధ తెలిపారు. పవర్ గ్రిడ్ నుండి మధిర 132కేవి సబ్ స్టేషన్ వరకు నూతన విద్యుత్ టవర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్న దృష్ట్యా ఈ నెల 16,17,18,19వ తేదీలలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు మండలాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడిఈ తెలిపారు. పగటిపూట విద్యుత్ సరఫరా నిలిపివేయటం వల్లవ్యవసాయ పంట పొలాలకు నీటి సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా రైతుల వ్యవసాయ మోటార్లకు ప్రతిరోజు రాత్రి 10గంటల నుండి ఉదయం 9గంటల వరకు విద్యుత్ సరఫరా చేయబడునని, కావున వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

## సినీనటుడు కృష్ణ మృతి తీరని లోటు

**కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:**

నటనకి సినిమాకి అతీతంగా వ్యక్తిత్వంతో అనేక దశాబ్దాలు సూపర్ స్టార్‌గా జేజేలు అందుకున్న సినీ పరిశ్రమ దిగ్గజ నటుడు ఘట్టమనేని కృష్ణ (సూపర్‌స్టార్)కు మండల కాంగ్రెస్ పార్టీ మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఒకే సంవత్సరం సోదరుడు రమేష్ బాబు, తల్లి అంజలిదేవి, తండ్రి సూపర్‌స్టార్ కృష్ణ చనిపోవడం బాధాకరమని మహేష్‌బాబుకి ఆ భగవంతుడు ధైర్యం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కృష్ణ మృతి తీరని లోటు అన్నారు. ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

## సాయిబాబా మందిరంలో పడిపూజ

**కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:**



కామేపల్లి సాయిబాబా ఆలయంలో మొంద్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో 13వ, రోజు మంగళవారం వైభవంగా పడిపూజ మహోత్సవం నిర్వహించారు. జరవల ఉదియా లాలమ్మ వారి కుమారులు సురేష్, భాస్కర్ అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి జనార్దన్ గురుస్వామి, మొద్రు మురళి గురుస్వామి, ఆరుద్రబ్రహ్మం గురుస్వామి, పూజారి సంకా సాంబశివరావు, బందర్ గురుస్వామి, మహేందర్ గురుస్వామి, రమేస్ గురుస్వామి, గుణిగంటి వెంకటేశ్వర్లుస్వామి, అనిల్‌కుమార్ స్వామి, పాల్గొన్నారు.

## జాతీయ స్ధాయిలో బాలోత్సవ్‌లో సత్తా చాటిన భరత్ విద్యార్థులు

**మధిర, నవంబర్ 15, ప్రభాతవార్త :**

మధిర పట్టణంలో మంగళవారం ప్రారంభమైన జాతీయ బాలల



పోటీలలో మదిర పట్టణానికి చెందిన భరత్ విద్యాసంస్ధల విద్యార్థులు ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన జాతీయ స్ధాయి తొలిరోజు సాంస్కృతిక జానపద పోటీలలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున విద్యార్దిని విద్యార్థులు పాల్గొన్నారు. మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యార్థులు క్లాసికల్ నృత్యాలు, భరతనాట్యం, జానపదం విభాగాలలో వరుసగా ద్వితీయ, తృతీయ, చతుర్ద బహుమతులు సాధించారు. విద్యాసంస్ధల అధినేతలు శీలం విద్యాలత, వెంకటరెడ్డి, దంపతులు, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందించారు.




## దివ్యాంగ సంకల్పదీక్షకు ఎడవల్లి సంఘీభావం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



పట్టణంలోని త్రీటౌన్ సెంటర్‌లో టీవీపీఎస్ గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో దివ్యాంగ సంకల్ప దీక్షకు టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపారు. దివ్యాంగుల డిమాండ్లను తక్షణమే పూర్తి చేయాలని, వాటిలో ముఖ్యంగా జిల్లాలోని సింగరేణి, నవభారత్ ఐటీసీ తదితర కంపెనీల్లో దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం స్థానిక నిరుద్యోగ దివ్యాంగులకు 5 శాతం ఉద్యోగం అవకాశం కలినంపచాలని, అన్ని రకాల దివ్యాంగులు చదువుకునే విధంగా ప్రత్యేక పాఠశాల జిల్లాలో ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, సుబ్బారెడ్డి, కొలిపాక సత్యనారాయణలు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా దివ్యాంగ సంకల్ప దీక్ష

*కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధిలో, దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిష్కరించాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో నిర్వహించిన దివ్యాంగ సంకల్ప దీక్ష దిగ్విజయంగా ముగిసింది. రైల్వే స్టేషన్ వద్ద దీక్ష చేపట్టారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ఆసరా పింఛన్ ప్రతీ నెలా ఊదో తారీకు లోపు అందించాలని, దివ్యాంగుల సంక్షేమశాఖను ప్రత్యేకంగా కేటాయించాలని, దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ దీక్షకు మాజీ ఎంపీ మిడియం బాబురావు, పోట్ల నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ, బాలవౌరి, ఎర్ర కామేష్, సాబీర్‌పాషా, మల్లెల విశ్వనాథం, నవతన్ కుమార్, నరాల సత్యనారాయణ, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్, సెంట్రల్ వర్క్‌షాప్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



సింగరేణి మెయిన్ వర్క్‌షాప్, సెంట్రల్ వర్క్‌కషాప్‌లో ప్రధాన ఆస్పత్రి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అరుంధతి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. కార్మికులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు గురించి కార్మికులకు వివరించారు. డీజీఎం రాజీవ్‌కుమార్, వర్క్‌షాప్ ఇంజనీర్లు , సూపర్‌వైజర్లు, పిట్ సెక్రటరీలుగా పాల్గొన్నారు.

# సెయింట్ ఆంధ్రూస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



చినర్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకునేందుకు తీపి జ్ఞాపకాలను తలచుకుంటూ 39 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకుంటే ఆ సందడే వేరు... అటువంటి కలయిక మాటల్లో వర్ణనాతీతం. అనేక సంవత్సరాల తర్వాత సెయింట్ ఆంద్రూస్ పాఠశాలలో కలుసుకున్న చిన్ననాటి స్నేహితులతో ఆనందం వెల్లివిరిసింది. 1983 సంవత్సరపు పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాలలోని జూబ్లీహాల్‌లో రవివర్మ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో సందడి వాతావరణం నెలకొంది. అదే విధంగా మరణించిన పూర్వ విద్యార్థులతో పాటు ఆనాటి ఉపాధ్యాయులకు శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం రెవరెండ్, కొత్తగూడెం డయాసిస్ పాస్ట్రేట్ సెక్రటరీ భూషణం, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు మార్టిన్ లూథర్, పూర్వ అధ్యాపకులు ప్రభుదాస్, ప్రతాప్, శ్రీధర్‌లు మాట్లాడారు. పూర్వ విద్యార్థులు ఇలా ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడం ఇది ఒక అద్భుత ఘట్టమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జీవీ రత్నరాజు, స్కూల్ హెచ్ఎం, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు జాన్సన్ డేవిడ్, ప్రభాకర్, మోజెస్ బెన్నీ, వలస కుమార్, బషీర్, సువర్ణరాజ్, సాంబమూర్తి, సునీత, జ్యోతి, రమణ, సుజాత, రాంబాయి, సునీత, పూర్వ విద్యార్థులు, వారి పిల్లలు పాల్గొన్నారు.






## దివ్యాంగుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

దివ్యాంగ చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌ఫాషా అన్నారు. టీవీపీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్‌లో చేపట్టిన దివ్యాంగ సంకల్ప దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ పాలక ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని విమర్శించారు.



## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

*ములకలపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :*




బిర్సా ముండ 35వ జయంతి వేడుకలను మండల పరిధిలోని మాధారంలో మంగళవారం తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత బిర్సా ముండా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఊకంటి రవికుమార్, ముదిగొండ రాంబాబులు మాట్లాడుతూ ఆదివాసీ ముద్దుబిడ్డ బిర్సా ముండా అని, బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించిన గొప్ప పోరాటయోధుడన్నారు. బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రైతులు మంగళ, బుధవారాలు జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. రైతుసంఘం నాయకులు అన్నవరపు శ్రీను, చిన్నగాని వినోద్, గణపసత్యం, మహిళా రైతులు సిద్ధిని రమణ, భారతి, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్క దళితులకు దళితబంధు అమలు చేయాలి

**- దళితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాడుతాం**

**- అనర్హులకే దళితబంధు అందిస్తున్న వైనం**

**- బినామీలుగా అగ్రకులాల వారు**

**- విలేఖరుల సమావేశంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ**

*కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



అర్హులైన ప్రతీ ఒక్కరికీ దళితబంధు పథకాన్ని అమలు చేయాలని, దళితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అన్నారు. నియోజకవర్గంలోని బస్టాండ్ సెంటర్ రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళితబంధు అర్హులైన ఏ దళితుడికి చెందడం లేదని, ఒక వేళ చెందిన పర్సంటేజ్ తీసుకోవాల్సిందే లబ్దిదారులకు చేరేది నాలుగు లేదా అయిదు శాతం పర్సంటేజ్ మాత్రమే అందుతుందన్నారు. దళితబంధు లబ్దిదారులంతా అనర్హులను ఆర్థికంగా బలంగా, ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న కుటుంబాలకు పరిమితం అవుతుందని, దళారులు కొంతమంది గ్రూపులుగా ఏర్పర్చుకొని ఒక యూనిట్‌కి మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు అందుకున్న సంగతి అందరికీ తెలుసు అని, లబ్దిదారుల చేతులకు కనీసం అయిదు లక్షల రూపాయలు కూడా చేరడం లేదని, దీనిలో దళితులు కాకుండా మిగిలిన అగ్ర కులాలను బినామీలుగా ఏర్పర్చుకొని వారికి యాభైవేల నుంచి ఒక లక్ష రూపాయల మధ్య ఇచ్చిపూర్తిగా వారే లబ్ది పొందుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు కేవలం అధికార ఎమ్మెల్యేలకు మాత్రమే లబ్ది చేరుకొని రాబోవు ఎన్నికలకు డబ్బు కూడబెట్టుకునేందుకు తప్ప దేనికి ఉపయోగం లేదని, దళారులు బ్రోకర్లపై సీబీసీఐడీ, ఏసీబీ దర్యాప్తు చేపట్టాలని, నిజమైన దళితులకు దళితబంధు వర్తించేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీలకు కలిసి కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు కోసం వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, కొప్పుల రమేష్, అరకల కరుణాకర్, సుబ్బారెడ్డి, ఏబీ చారీ, వేలేటి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ, ఫైజుద్దీన్, ఫక్రుద్దీన్, సద్దాం, హుస్సేన్, అజహర్, అజరయ్య, భూక్యా శ్రీనివాస్, పవన్, మాగం నరేష్, ప్రవీణ్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# చిన్నారి ద్రాక్షవేదికను అభినందించిన ఎస్పీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్‌లాల్ నెహ్రు వేషదారణలో ఉన్న కొత్తగూడెం బూడిదగడ్డ స్కూల్‌లో చదువుతున్న చిన్నారి ద్రాక్ష వేదికను జిల్లా ఎస్పీ వినీత్ ప్రత్యేకంగా అభినందించారు. చాచా నెహ్రు వేషదారణలో చిన్నారి జిల్లా ఎస్పీతో పాటు డీఎస్పీ వెంకటేశ్వరబాబు, పోలీస్ అధికారులు, పాఠశాల హెచ్ఎంలను కలువగా వారు చిన్నారితో పాటు తల్లిదండ్రులు సుమిత్ర, కల్యాణ్‌లను అభినందించి ఆశీర్వదించారు.










## అగ్నిపథ్ పథకంపై అవగాహన సదస్సు

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అగ్నిపథ్ పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కెరీర్ గైడెన్స్, టాస్క్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్నిపథ్ పథకంపై ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి అధ్యక్షతన అవగాహన కల్పించారు. యువతను అగ్నివీరులుగా నియమించడానికి కావాల్సిన అర్హతలు, నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలను వివరించారు. అధ్యాపకులు శ్రీదేవి, కనకయ్య, శ్రీనివాసరావు, శ్రీలత, మధు వెంకటేశ్వర్లు, సుష్మిత, అంజని, కృష్ణవేణిలు పాల్గొన్నారు.

## భావిభారత నిర్మాతలు మీరే : డీపీఆర్‌వో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:



భావిభారతానికి నిర్మాతలు విద్యార్థులే అని డీపీఆర్‌వో శ్రీనివాసరావు అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండో రోజు మంగళవారం స్థానిక జిల్లా గ్రంథాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. తరగతి గదుల్లో నుంచే మేధావులు పుట్టుకొస్తారని, విద్యార్థులు పుస్తకాలు చదవడం మరింతగా అలవాటు చేసుకుంటే జ్ఞానాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మంజువాణి, గ్రంథ పాలకులు నవీన్‌కుమార్, వరలక్ష్మీ, దేవీ, మణి మృదుల, పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంగా సంబురాలు

### - సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:




కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే వనమా నాయకత్వంలో సంబురాలు అంబరాన్నంటాయి. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మెడికల్ కాలేజీమొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమైన సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. వర్చువల్ పద్ధతిలో కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం సందర్భంగా విఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు భూక్యా సోనా, బాదావత్ శాంతి, నాయకులు కాసుల వెంకట్, రజాక్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, మహిపతి రామలింగం, అన్వర్‌పాషా, దామోదర్ యాదవ్, పరంజ్యోతిరావు, కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, పల్లపు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు 14 నుంచి 17వ తేదీ వరకు రిలీఫ్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:



కార్పోరేట్ ఏరియాలోని ప్రకాశం స్టేడియంలో ఈ నెల 15 నుంచి 16 తేదీల్లో జరిగే కంపెనీ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ , కబడ్డీ పోటీలకు సింగరేని యాజమాన్యం 14,15,16 తేదీల్లో మాత్రమే క్రీడాకారులకు రిలీఫ్ ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని కార్పోరేట్ ఏరియా స్పోర్ట్స్ కో ఆర్డిఏటర్ రామలక్ష్మణ్‌రెడ్డి, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డిలు ఈ విషయాన్ని జీఎం పర్సనల్‌కు వివరించారు. దీంతో ఆయన స్పందించి క్రీడాకారులకు ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు రిలీఫ్ ఇప్పించడం జరిగింది.

## అయ్యప్పస్వామి దేవాలయంలో కార్తీక దీపోత్సవం

పాల్వంచ, నవంబర్ 15 - ప్రభాతవార్త:



కార్తీక మాసం సోమవారం సందర్భంగా పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయంలో రాత్రి కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శివలింగం ఆకృతిలో తయారు చేసిన లింగానికి దీపాలం కరణ చేశారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాల్వ భాస్కర్‌రావు, మేడిద సంతోష్‌గౌడ్, బండి లక్ష్మణ్, కనగాల రాంబాబు, మిర్యాల కమలాకర్, బందెల శ్రీనివాస్, గురుస్వాములు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరగాలి: నరాల

కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:



బీసీ, ఎస్సీ, ఎస్టీ, సబ్బండ వర్గాల ప్రజలకు మేలు జరగాలని, మన నీళ్లు, మన నిధులు, నియామకాలతో ఏర్పడిన తెలంగాణ మనకు కావాలని తెలంగాణ రక్షన సమితి పార్టీ అధ్యక్షుడు నరాల సత్యనారాయణ అన్నారు. స్థానిక కృష్ణఇన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 25 సంవత్సరాల సుధీర్ఘ కాలం అధికారంలోకి వచ్చిన రాకపోయినా తెలంగాణ ప్రజల పక్షనా పోరాడుతానని, నూతన విద్యా విధానాన్ని ఏర్పాటు చేస్తామని, నూతన ఆరోగ్య రక్ష విధానాన్ని ప్రవేశపెడతామన్నారు. అన్ని కులవృత్తులకు కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామని, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర సోమేశ్వర్‌గౌడ్, విరన్, మాధవి, పూజల లక్ష్మీ, దుర్గ, కుసుమ, నాగమణి, పూనెం సీతక్క, బుచ్చులా తేజ, వెంకటమ్మ, భద్రమ్మ, రాధ, సలీం, సైదానివేగం పాల్గొన్నారు.

## జూలూరుపాడు సీఐ ఆధ్వర్యంలో పోలీస్ కార్డన్ సెర్చ్

చంద్రుగొండ, నవంబర్ 15 - ప్రభాతవార్త:

జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వసంతకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మండలంలోని కరిసెలబోడు తండా గ్రామంలో ఈ కార్డెన్ సెర్చ్ జరిగింది. ఎలాంటి అనుమతులు పత్రాలు లేని 23 బైకులు, ఒక ఆటోను సీజ్ చేసి పోలీస్ స్టేషనర్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు గొల్లపల్లి విజయలక్ష్మీ, పోటు గణేష్, 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలపై చర్చలు

కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జేవీఆర్‌వోసీ ఉద్యోగుల సమస్యలపై అధికారులతో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చర్చించారు. ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటాచారిని కలిసి ఈపీ సీహెచ్ క్యాంటీన్, జేవీఆర్ వోసీ ఉద్యోగుల పలు సమస్యలు, ఓవర్‌మెన్ డిప్యుటేషన్లు, క్వార్టర్ల మౌలిక సదుపాయాలు ఏర్పాటులో సత్వర చర్యలపై చర్చించారు. వారు సానుకూలంగా స్పందించారు. అనంతరం క్వార్టర్లలో పర్యటించి రోడ్లు, డ్రైనేజీ, వాటర్ సప్లై పనులు పర్యవేక్షించారు. మేనేజర్ నరసింహారావు, డీవైజీఎం సూర్యనారాయణ, ఏఎస్‌వో కోటిరెడ్డి, ఎస్ఈలు కృష్ణయ్య, శ్రీనివాస్, పాషా, సివిల్ సంక్షేమ అధికారి దేవదాస్, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో విద్యుత్ వైర్లను తలిగిస్తున్న ఉపాధ్యాయులు

**- ఉపాధ్యాయుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిన వైనం**

**- ఉదాహరణకు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనే అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు**

*చంద్రుగొండ, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ మండలంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు కొందరు ఎట్టి చాకిరి చేస్తున్నారు అనే మాట వాస్తవము అయితే కొందరు ఉపాధ్యాయులు ఇంకొక అడుగు ముందుకేసి ఏకంగా విద్యార్థులతో 11కేవీ వైర్లకు విద్యుత్ వైర్లను ఉపాధ్యాయులు దగ్గరుండి తగిలిస్తున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మద్యాహ్నం భోజనం తిన్న విద్యార్థులు కొందరు అస్వస్థతకు గురై ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందిన సంఘటన మంగళవారం అన్ని పత్రికల్లో ప్రచురితమైంది. ఈ క్రమంలో సోమవారం రాత్రి విద్యార్థుల తల్లిదండ్రులు కొందరు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యంతో పాటు విద్యార్థులను పట్టించుకోవడం లేదని సాక్షాత్తు జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ





ముందే విద్యార్థి తల్లిదండ్రులు వాపోయారు. అది జరిగి 12 గంటలు గడవకముందే చదువుకునే విద్యార్థులతో మంగళవారం అదే పాటశాలలో ఉన్న బోరు మోటారుకు అమర్చిన విద్యుత్ వైర్లను ఆ పాఠశాలలో నుంచి వెళ్లిన 11కేవీ విద్యుత్ వైర్లకు విద్యార్థులు విద్యుత్ వైర్లు తగిలిస్తూ ప్రభాతవార్త కంటబడినారు. ఇదేంటి మీరు చేస్తున్నారు ఏంటని విద్యార్థులను అడిగిన ప్రశ్నకు సమాధానం రిపోర్టర్ అవాక్కయ్యేలా సమాధానం ఇచ్చిన ఈ రోజే కాదు ప్రతీ రోజు మేమే ఉదయం, సాయంత్రం వైర్లను తగిలిస్తూ ఉంటాము అన్నారు. మా సార్లే దగ్గరుండి తగిలియమంటారంటూ సమాధానం ఇచ్చారు. ఏమరిపాటున జరగకూడనిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులు. ఇదే కాకుండా మరికొన్ని పనులు స్కూల్‌లో విద్యార్థులతోనే పనులు ఉపాధ్యాయులు చేయిస్తున్నట్లు పలువురు విద్యార్థులు తెలిపారు. ఇలా ఉపాధ్యాయుల నిర్లక్ష్యం చేయడం వల్లనే సోమవారం ఇదే పాఠశాలలో ఉన్న బోరు మోటారుకు అమర్చిన విద్యుత్ వైర్లను ఆ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన ఘటన ఉదాహరణణగా చెప్పుకోవచ్చు. ఇదే పాఠశాలలో విద్యార్థుల కోసం తరగతి గదులతో పాటు డైనింగ్ హాల్ లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసి అదే పాఠశాలలో నూతన గదులు నిర్మిస్తుంటే ఇదే ఉపాధ్యాయులు సదరు కాంట్రాక్టర్‌కు సపరియలు, మర్యాలు చేస్తున్నారు. విద్యార్థుల కోసం ఉన్న గదిలో కాంట్రాక్టర్ సిమెంట్ గోడౌన్‌కు, అతని కింద పనిచేస్తున్న లేబర్‌కు ఆ గదిని అప్పగించి విద్యార్థులను మాత్రం చెట్ల కింద కూర్చోబెట్టి వారికి విద్యను బోధిస్తున్నారు. తరగతి గదిలో కాంట్రాక్టర్ లేబర్‌కు గోడంలకు గదులిచ్చి విద్యార్థులను చెట్ల కింద కూర్చోబెడుతున్నారని ఉపాధ్యాయుడిని వివరణ కోరగా... ఎక్కడి నుంచో వారు వచ్చినారు.. వారిని మేమే చూసుకోవాలి కదా అంటూ సమాధానం ఇచ్చారు. కాంట్రాక్టర్ సిమెంట్ కంకర ఐరన్ దొంగలు ఎత్తుకెళ్తున్నారు. అందుకే ఆయనకి రూం ఇచ్చినట్లు తెలపడం చూస్తే గ్రామ ప్రజలు కాంట్రాక్టర్‌కు గది కిరాయికి ఇచ్చినట్లు గుసగుసలు నిజము అనేలా ఊహాగానాలకు బలం చేకూరుతుంది. గ్రామంలో ప్రభుత్వ బడిలో గదిని కాంట్రాక్టర్ అద్దెకిచ్చినట్లు వస్తున్న ఆరోపణలు నిజమేనా అని అడిగిన ప్రశ్నకు ఆ ఉపాధ్యాయుడు దీనికంటే ముందే మండల రెవెన్యూ కార్యాలయం ముందే ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాన్ని సిమెంట్ గోడంకి ఇచ్చిన విషయం గుర్తు చేశారు. అయినా ఇవన్నీ మాకు తెలియదు మాపై అధికారులకు అన్ని తెలిసే అంటూ మాట దాటేశారు. ఏది ఏమైనా పాఠశాలలు తనిఖీ చేసే అధికారులు ఆ పాఠశాలను క్షుణ్ణంగా పరిశృలిస్తే మరికొన్ని విషయాలు వెలుగులోకి రానున్నట్లు తెలుస్తుంది.

**- ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లనే ఇదంతా జరుగుతుంది : విద్యార్థి తండ్రి భూక్యా రాందాస్**



పోకలగూడెం పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అందువల్లనే విద్యార్థులకు సోమవారం అస్వస్థతకు గురైందన్నారు. అది జరిగి 12 గంటలు గడవకముందే మంగళవారం అదే పాఠశాలలో విద్యార్థుల చేత విద్యుత్ వైర్లను తగిలిస్తున్నట్లు తెలుస్తుంది. ఇవన్నీ చూస్తే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సోమవారం రాత్రి డీఈవో ముందు తెలిపిన ఉపాధ్యాయుల తీరు మారకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రాందాస్ తెలిపాడు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- జీఎం పర్సనల్ బసవయ్య**

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఆరోగ్యంతో పాటు స్నేహభావం పెంచుతాయని జీఎం పర్సనల్ కే.బసవయ్య అన్నారు. స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కుమార్‌రెడ్డి, కే.శ్రీనివాసరావు, ఎంఆర్‌జీకే మూర్తి, సోమిరెడ్డి, గట్టు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులకు మొదటి బహుమతి

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



త్రివేణి విద్యార్థుల ప్రతిభ ప్రభలై స్థానిక లక్ష్మీదేవిపల్లిలో త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో భాగంగా భద్రాచలంలో జరిగిన ఏటీప బాలోత్సవ్‌లో కూచిపూడి సీనియర్ కేటగిరిలో నిఖిలాస్య తన ప్రతిభ కనపర్చి ప్రథమ బహుమతి సాధించింది. వ్యర్థంతో అర్థం కేటగిరిలో రాంతేజ్ తన కౌశలంతో ప్రథమ బహుమతి సాధించాడు. గుంటూరు వేదికగా వీవీఐటీ బాలోత్సవ్‌లో శాస్త్రీయ నృత్య పోటీల్లో హాసిని తృతీయ బహుమతిని సాధజంచారని డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగదీష్, సీఆర్‌వో మురళికృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్‌లు పాల్గొన్నారు.

## చర్చికాలనీ పిల్లల పరిస్థితి అగమ్యగోచరం

**- నాలుగేళ్లుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

మండలంలోని ఎదురుగడ్డ పంచాయతీ చర్చికాలనీ పిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వాస్తవ సంఘటన సాక్షిగా చెప్పున్న విషయం గ్రామ పంచాయతీ నుంచి కాలనీకి వెళ్లేందుకు ఒకటే మార్గం ఉంది. దానిలో గత నాలుగు సంవత్సరాల క్రితం రైల్వే వారు బ్రిడ్జి నిర్మించి ఉన్నారు. కానీ నాణ్యత లోపం వల్ల నిత్యం నీరు నిలిచి ఉండటం ప్రజలకు ఎంత



ఇబ్బందికరంగా మారింది. 365 రోజులు ఎప్పుడు నీటి నిల్వ ఉండటం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఆ దారి నుంచి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా వర్షం వచ్చినప్పుడు అయితే 5 అడుగుల నీరు నిలిచి ఉంటుంది. వాహనాలు కూడా లోపలికి వెళ్లలేని పరిస్థితి. అదే కాలనీలో రెండు గ్రామాల పల్లె ప్రకృతి వనాలు, గ్రామం నర్సరీ అన్ని ఉన్నాయి. అధికారులు అటు వైపుగా వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

**-గ్రామలలో పారశుధ్యం విషయంలో అలసత్వం వహించదు**

**-ఎంపీవో బత్తిని శ్రీనివాసరావు**

*పినపాక ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలోని ఇంటి పన్నులను నూరు శాతం వసూలు చేయాలని మండల పంచాయతీ అధికారి బత్తిని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీలలో సందర్శించి పంచాయతీలలో జరుగుతున్నటు వంటి పన్నులు వసూలు, పలు కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలకు పన్నులు వసూలుపై అవగాహన కల్పిస్తూ నూరు శాతం ఇంటి పన్నులు వసూలు జరిగేలా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.




ఎప్పటికప్పుడు పంచాయతీలోని రోడ్ల ఇరువైపులా చెత్తను తొలగిస్తూ పంచాయతీ ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డ్‌కు తరలించి సానిగ్రేషన్ చేయాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. వీధిలైట్లు, డ్రైనేజీ, ఇంకుడు గుంతలు, మంచినీటి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా పనిచేయాలని అన్నారు. పంచాయతీ అభివృద్ధికి దోహదపడే దాతాలు ఎవరైనా ఉన్నట్లయితే వారిని ప్రోత్సహించి వారు అందించే సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పంచాయతీలో తిరిగి స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించేలా కృషి చేయాలని తెలిపారు. రోజువారి పంచాయతీ కార్యక్రమాలను ఎట్టి పరిస్థితులను వాయిదా వెయ్యాకూడదని సిబ్బందికి ఆదేశించారు. పంచాయతీలలో నత్తనడకన సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, పౌరులు, యువత సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు జైపాల్‌రెడ్డి, సాంబశివరావు, ఆజార్, అరుణ్, నాగిని, సంధ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# రోటరీనగర్‌లో అధ్యాత్మిక వైభవం

**-12 ఏండ్లుగా మండలం రోజుల పాటు అయ్యప్పలకు నిత్య అన్నదానం**
**-ప్రతిరోజు 1000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ**
**-అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి ప్రయత్నాలు**



*ఖమ్మం కల్చరల్,నవంబర్ 15 ప్రభాతవార్త:*
జిల్లాలోని నలుమూలల నుంచి ఖమ్మం నగరానికి వచ్చిన అయ్యప్ప స్వాములకు రోటరీనగర్‌లోని ధర్మశాస్త్ర అన్నదానం ట్రస్టు ద్వారా అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నది.గత 12 సంవత్సరాలుగా రోటరీనగర్ రాధాకృష్ణా కాలనీలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. ప్రతిరోజు 1000 మందికి పైగా అయ్యప్ప స్వాములు ఈ కేంద్రంలో అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. రోటరీనగర్‌లో ప్రత్యేకంగా 18 మెట్లతో ఏర్పాటు చేసిన అయ్యప్ప పీఠం వేదికగా రోజు అధ్యాత్మిక వైభవం వెల్లివిరుస్తున్నది. ఉదయం నుంచి రాత్రి వరకు అయ్యప్పస్వాములు ప్రత్యేక భజనలు, కీర్తనలు,అయ్యప్ప నామస్మరణతో ఈ పీఠం వద్ద నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతానికి చెందిన మహిళ భక్తులు వంట తయారీలో స్వచ్ఛందంగా తమ సహకారాన్ని అందిస్తున్నారు. ట్రస్టు చైర్మన్ మేకల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి అట్లూరి మధు,కోశాధికారి టివి పుల్లంరాజు ఆధ్వర్యంలో అన్నదాన ట్రస్ట్ ద్వారా అయ్యప్పలకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు.

**-10ఏళ్లుగా అయ్యప్పలకు సేవలు : మేకల హనుమంతావు,ట్రస్ట్‌చైర్మన్**

2012లో ధర్మశాస్త్ర అన్నదానం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఈ ట్రస్ట్ ద్వారా అయ్యప్పలకు ప్రతి ఏటా మండలం రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నాము.కన్నె స్వాములు మొదుకొని గురుస్వాముల వరకు ఈ సారి 1000 మందికి పైగా అన్నదానములో పాల్గొంటున్నారు. తమ ట్రస్ట్‌కు చెందిన 90 మంది సభ్యుల సహకారంతో ప్రతియేటా అన్నదానం,ఇతర సేవలు నిర్వహించడం విశేషం.

**-అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కృషి : అట్లూరి మధు, ప్రధాన కార్యదర్శి**

రోటరీనగర్‌లో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి తమ ట్రస్ట్ ద్వారా కృషి చేస్తున్నామని,వివిధ రంగాలకు చెందిన భక్తులు తమ సహకారాన్ని అందించేందుకు ముందుకు వస్తున్నారని, ఆలయ నిర్మాణానికి కావాల్సిన భూమి కోసం విరాళాలు సేకరించడంతో పాటు ప్రభుత్వ ఉన్నతాధి కారులకు వినతిపత్రాలు అందజేస్తామని, అవసరమైన స్థలం దొరికితే వెంటనే నిర్మాణ పనులు మొదలుపెడతామని అట్లూరి మధు పేర్కొన్నారు. కమిటీ బాధ్యులు, కార్పొరేటర్ భర్త, టీఆర్ఎస్ నాయకులు సరిపూడి సతీష్, ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు, కోశాధికారి టివి పుల్లంరాజు, సరిపూడి నాగేశ్వరరావు, కట్టెకోల నాగార్జున్,పలువురు ముఖ్యుల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.






## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా మంగళవారం అందజేశారు. దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116ల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, డీటీ ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, కనుబుద్ధి దేవా, బైరెడ్డి సీతారామారావు, తోటమళ్ళ సంగీతరావు, నారాయణమూర్తి, వేమనరెడ్డి, కోడి చంటి, కణితి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సభ్యులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు ఘనస్వాగతం పలికారు. ముందుగా వీరంతా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంద ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## భోజన సదుపాయం కొరకు తినుపదార్థాల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*
గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాలనుసారం 26.11.2022 నుండి 01.12.2022న గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, పాల్వంచ మండలం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా నందు జరగబోయే ఇంటర్ సొసైటీ లీగ్ (ఐఎస్ఎల్) టోర్నమెంట్ నిర్వహించుటకు క్రీడాకారుల భోజన సదుపాయం కొరకు కావాల్సిన కూరగాయలు, పాలు, పండ్లు, పెరుగు, గ్రుడ్లు, చికెన్, మటన్ సరఫరా కొరకు ఆసక్తి కలిగిన సరఫరా దారుల నుండి టెండర్‌లు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల టెండర్‌దారులు భద్రాచలం ఐటిడిఏ ఉపసంచాలకులు కార్యాలయం నుండి 16.11.2022 నుండి 18.11.2022 సాయంత్రం 5 గంటల వరకు టెండర్ షెడ్యూల్ పొందవచ్చునని, షెడ్యూల్ ధర రూ.2వేలు, ధరవత్ సొమ్ము రూ.1,00,000 టిటి(టిడబ్ల్యూ) భద్రాచలం వారి పేరు మీద ఎస్‌బీఐ పీవో ఐటిడిఏ భద్రాచలం బ్రాంచ్ నందు చెల్లుబాట అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ తీయాలని, పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ ఆఖరి తేదీ 18.11.2022 సాయంత్రం 5 గంటల లోపు ఉపసంచాలకులు ఐటిడిఏ భద్రాచలం వారి కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేవారు. టెండర్ బాక్స్‌ను 19.11.2022 ఉదయం 10 గంటలకు టెండర్‌దారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోబడుతుందని అన్నారు.

## బిర్సాముండా స్ఫూర్తితో ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడ గడలాడించిన బిర్సా ముండా స్ఫూర్తితో ఆదివాసీలు ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలని టిఏజీఎస్ (సీపీయం) రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. బిర్సా ముండా 147వ జయంతి సభ మండలంలోని మారాయిగూడెం గ్రామపంచాయతీలో పెసా కమిటీ చైర్మన్ సున్నం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. జార్ఖండ్ రాష్ట్రంలో పుట్టిన బిర్సా ముండా స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ఆదివాసీ నాయకులు బిర్సా ముండా అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ఆదివాసీ హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తొడెం తిరుపతిరావు, కారం పిచ్చమ్మ, సోంది తాయిలమ్మ, లక్ష్మీదేవి,ధనలక్ష్మి, అరుణ, రామలక్ష్మి, యర్రయ్య, సోందె వీరస్వామి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

*పాల్వంచ రూరల్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎర్రం చిన్నప్పయ్య పాల్గొని ప్రారంభించారు. రిటైర్డ్ గ్రంథ పాలకులు సత్యనారాయణ, ఒపత్‌కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి వివిధ రకాల పుస్తకాలను ఆటో బయోగ్రఫీసును చదవడం అలవాటు చేసుకోవాలని, వాటి నుంచి స్ఫూర్తి పొంది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడి తమ చదువుకు సంబంధించిన అంశాలలో గ్రంథాలయాలను ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయకుమార్, అధ్యాపకులు అరుణకుమారి, రాంబాబు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, స్వరూపరాణి, కరుణాకర్, స్టాఫ్ బి.మోహన్‌రావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తుమ్మల జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ సాంస్కృతిక కళాకారుల ప్రచార కార్యదర్శి పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మంత్రిగా పనిచేసిన సమయంలో విద్య, వైద్యం, రోడ్లు, సాగునీరు, అనేక బ్రిడ్జిలు తదితర సౌకర్యాలను ప్రజలకు అందించిన ఘనత తుమ్మలకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో తుమ్మల కుటుంబం పేరిట గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్తులో ఉమ్మడి జిల్లాలో తుమ్మల సేవలు కొనసాగించాలని స్వామివారిని ప్రార్థించారు.

## శ్రీముత్యాలమ్మ వారి జాతర ప్రచార వాహనం ప్రారంభం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర సందర్భంగా జాతర ప్రచార వాహనాన్ని ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు సిరపు వెంకటరమణారెడ్డిలు మంగళవారం ప్రారంబించారు. ఫిబ్రవరి 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు మాఘమాసంలో జరిగే అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని భక్తులు తమ మొక్కుబడులను ధనరూపేణా కానీ, ధాన్య రూపేణా కానీ, వస్తూ రూపేణా కానీ దేవాలయ కమిటీకి అందజేయాలని వారు భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దల్లి వేణుబాబు, కర్రి రవీంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వవిప్ రేగాను కలిసిన టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:
ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును హైదరాబాద్ ప్రగతిభవన్ నందు మంగళవారం పినపాక నియోజకవర్గం మణుగూరు, బూర్గంపాడు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మండలపార్టీ నాయకులు కలిశారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో ఆయా మండలాల నాయకులు కలిసి ప్రభుత్వవిప్‌తో ప్రత్యేకంగా సమావేశమై అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ రేగా



మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్రప్రభుత్వంచే కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలువుతానని, ఇప్పటికే ఏజెన్సీలోని మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులు జరుగుతు న్నాయన్నారు. చెక్‌డ్యాంలు, కల్వర్టులు, బ్రిడ్జిలు, రోడ్లకు సంబంధించిన నిధులు త్వరలో మంజూరవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండలపార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, రామసహాయం వెంకటరెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు కామిరెడ్డి రామకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డిపోమేనేజర్

### - మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ శ్రీనివాసరావు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:
ఈ నెల 16న ఉదయం 10 నుంచి 11గంటల వరకు డయల్‌యువర్ డిపో మేనేజర్ ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ బి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. మణుగూరు ఆర్టీసీ డిపోపరిధిలోగల గ్రామాల ప్రజలు 9959225963 నెంబర్ ఫోన్‌చేసి బస్సుల రాకపోకలపై తగు సూచనలు, సలహాలు ఇవ్వగలరని ఆయన తెలిపారు.



## అప్రమత్తతతో పనిచేయాలి

### - కొత్తగూడెం రీజియన్ జీఎం(సేఫ్టీ) జె.కుమారస్వామి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:



అనుక్షణం అప్రమత్తతతో పనిచేయాలని, పనిప్రదేశాలలో ఖచ్చితంగా రక్షణ సూత్రాలు పాటించాలని కొత్తగూడెం రీజియన్ జీఎం(సేఫ్టీ) జీఎం జె.కుమారస్వామి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరుఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత మణుగూరు ఓపెన్‌కాస్ట్ గనిని కార్పోరేట్ సేఫ్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. మణుగూరు ఓపెన్‌కాస్ట్ గని నందు యాజమాన్యం అమలుచేస్తున్న రక్షణ సూత్రాలు, బొగ్గుఉత్పత్తి తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం సేఫ్టీకమిటి బృందం ప్రతినిధి డీజీఎం(సాట్) కార్పోరేట్ జీఎస్.గోపాలరాజు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రక్షణపై అవగాహన కల్పించారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, మేనేజర్ రాజేశ్వరరావు, ఆర్.భాస్కర్‌రావు, గని అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఆదివాసీ పోరాటయోధుడు బిర్సా ముండా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:
తొలితరం ఆదివాసీ పోరాటయోధుడు బిర్సా ముండా అని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మడి నర్సింహారావు, కొండ్రు గౌరిలు అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో బిర్సా ముండా జయంతి వేడుకలను నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కులను, చట్టాలను పరిరక్షించాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను మోసం చేస్తున్నాయన్నారు. గుత్తికోయలను ఆదివాసీలుగా గుర్తించాలని ధరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరి పోడుభూములకు సర్వే నిర్వహించి పట్టాలు అందజేయాలన్నారు. సున్నం మల్లేష్, తోట పద్మ పాల్గొన్నారు.




## కాంట్రాక్టు కార్మికుల ఒప్పందాన్ని అమలుచేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:



సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంట్రాక్టు కార్మికసంఘాలతో చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు జె.అశోక్ అన్నారు. ఆయన మంగళవారం పీకేఓసీ-4లో జరిగిన కన్వేయన్స్ వాహనడ్రైవర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తే కొన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని ఒప్పందం చేసుకున్న యాజమాన్యం ఇప్పటివరకు అమలుచేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, విజయ్, శ్రీను, శివ, అన్నవరం, చిట్టిబాబు, అఖిల్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి పోలీసుల ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:
మణుగూరు పట్టణానికి చెందిన నిరుపేద విద్యార్థిని ఎండీ.నమీరాకు మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘు వేంద్రరావు చేతులమీదుగా రూ.67వేలను చదువుల నిమిత్తం ఆర్థిక సహాయంగా అందజేశారు. సమీరాకు ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళంలో సీటు రాగా ఆర్థికస్తోమత సరిపోక చదువుకునేందుకు ఇబ్బందిపడుతూ ఉండగా.. విషయం తెలుసుకున్న మణుగూరు సీఐ ముత్యం రమేష్ దాతల సహాయంతో రూ.67వేలు సేకరించి విద్యార్థిని సమక్షంలో డీఎస్పీ చేతుల మీదుగా తల్లిదండ్రులకు అందజేశారు. తల్లిదండ్రులు మణుగూరు పోలీస్‌శాఖ అధికారులకు, దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అశ్వాపురం సీఐ శ్రీనివాస్, మణుగూరు ఎస్సై రాజ్‌కుమార్, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:
పట్టణంలోని శేషగిరినగర్‌కు చెందిన ఎస్.రామకృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.30,500ల చెక్కును మంగళవారం టీఆర్ఎస్‌పార్టీ నాయ కులు స్థానిక తెలంగాణభవన్ టీఆర్ ఎస్ కార్యాలయం నందు అందజేశారు. టీఆర్ఎస్ మణుగూరు పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్, పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఎడ్ల శ్రీనివాస్, వేముల లక్ష్మయ్య, బాబ్‌జానీ, పోదుటూరి విక్రం, గూగులోత్ గణేష్, ముద్దంగుల కృష్ణ, కటకం గణేష్, ప్రసాద్, శ్రీను, ఇజ్రాయిల్, కట్టా రాజ్ కుమార్, గుర్రం సృజన్, బానోత్ రమేష్, సురేంద్రపటేల్ పాల్గొన్నారు.



## బిర్సా ముండా పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

### - ఆదివాసీసేన జిల్లా కోకన్వీనర్ వజ్జా జ్యోతిబసు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:



బిర్సా ముండా పోరాటస్ఫూర్తితో ఆదివాసీల మనుగడ కోసం ఉద్యమించాలని ఆదివాసీసేన జిల్లా కోకన్వీనర్ వజ్జా జ్యోతిబసు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని ఆదివాసీసేన కార్యాలయంలో ఆదివాసీ యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. బ్రిటీష్‌వారి నుంచి విముక్తి కల్పించడానికి తొలిఅడుగు వేసిన ధైర్యశాలి బిర్సా ముండా అని ఆయన పోరాటస్ఫూర్తితో ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. సోడె రవికుమార్, పూనెం నాగరాజు, కుంజా రామకృష్ణ, పూనెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఖమ్మం తోగు

**-రహదారి లేక అవస్థలు పడుతున్న ఆదివాసి గిరిజన వాసులు**

**-ఖమ్మం తోగు,బుగ్గ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. అధ్యక్షులు గురజాల గోపి**



మణుగూరు రూరల్,నవంబర్ 15 ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని ఖమ్మంతోగు,బుగ్గ గ్రామ పంచాయితీలలో మంగళవారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురజాల గోపి,పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటించారు. అక్కడి గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఊరు పుట్టి వందల సంవత్సరాలు గడుస్తున్న గ్రామంలో కనీస సదుపాయాలు లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారని,కనీస o రోడ్డు సదుపాయం లేదని,ప్రాథమిక ఆరోగ్యకే oద్రం నిర్మించలేదని అత్యవసర పరిస్థితుల్లో వైద్యం చేయించుకోవాలంటే అడవులు,కొండలు,వాగులు దాటి సుదూర ప్రాంతంలో ఉన్న మణుగూరుకు రావల్సిన పరిస్థితి నెలకొందని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గిరిజనగ్రామాలప్రజలు జీవనం సాగిస్తున్నారని నాయకులు గోపి ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై పాలకులు అంతగా దృష్టిసారించక పోవడంతో ఖమ్మంతోగు గ్రామం కనీస సదుపాయాలకు నోచుకోని దుస్థితి కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్లుగా చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఆదివాసి గిరిజన బిడ్డలైన ఖమ్మంతోగు,బుగ్గ ప్రాంతాల వాసులు ఎన్నో ఏళ్లుగా తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యేకు వినవించుకున్న పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారన్నారు. సింగరేణి దత్తత గ్రామమైన ఖమ్మం తోగు అభివృద్ధికి సింగరేణి సంస్థ కృషి చేయాలన్నారు. గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్,ఐటిడిఎ పిఒ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎండి షరీఫ్,మైనార్టీ సెల్ నూరుద్దీన్, రాములు, పాపారావు, సాంబశివరావు,కిరణ్, రవి, రమేష్, శాబీర్,సతీష్,రాకేష్ పాల్గొన్నారు.




# సింగరేణిలో బొగ్గు తీసే పనులు యాజమాన్యమే చేపట్టాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలో గల ఉపరితలగనుల్లో బొగ్గును వెలికితీసే పనులను సింగరేణి యాజమాన్యమే చేపట్టాలని అందుకు సహకరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లెందు ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎంకు వినతి పత్రం అందజేసిన అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణికి పుట్టినిల్లైన ఇల్లెందు భవిష్యత్తునుకాపాడేందుకు బొగ్గును వెలికితీసే పనులను ప్రయివేటు పరం చేయోద్దని తెలిపారు. ఇప్పటికే ఇబీ తీసే పనులను ప్రయివేటు పరం చేయడంతో ఎంతో మంది కార్మికులు ఇతర ఏరియాలకు బదిలీలపై వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. సింగరేణిపై పరోక్షంగా ఎంతో మంది వ్యాపారులు ఆధారపడ్డారని ఇప్పటికే ఇల్లెందు ఏరియాలో కార్మికుల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇప్పుడు బొగ్గు తీసే పనులను సైతం ప్రయివేటు పరం చేస్తే ఇల్లెందు పరిస్థితి అగమ్యగోచరంగా మారనుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యాజమాన్యం దీనిపై వెంటనే స్పందించాలని లేని పక్షంలో ఇల్లెందు ఏరియాను కాపాడుకునేందుకు ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవ్వాల్సి వస్తుందని అన్నారు. ఉద్యమ కార్యచరణలో ఏఐటీయూసీ, తెబొగకాసం, సిఐటియూ, ఐఎన్టీయూసీ, బిఎంఎస్, వైఎస్సార్‌సీపి, ఇఫ్టూ, జేఏసీగా ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి జేకే ఒసీ విస్తరణ, కోయగూడెం, పూసపల్లి, రొంపేడు తదితర ఉపరితల గనుల్లో బొగ్గు తీసే పనిని యాజమాన్యమే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.సారయ్య, సుదర్శనం రంగనాథ్, ఎస.ఎననభి, వెంకటనారాయణ, సారంగ పాని, ఉడుత ఐలయ్య, బందం నాగయ్య, ఎస్వీ.రమణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డైలీవేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: డైలీవేజ్ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 17 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ గిరిజనశాఖ అధికారులు, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని జేఏసీ నాయకులు బందం నాగయ్య, సారంగపాణి, ముద్రగడ వంశీ, రేసు సుభాశ్చంద్రబోస్, మల్లెల వెంకటేశ్వర్లు, రాయల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే గుర్తించి ప్రభుత్వం, గిరిజన శాఖ అధికారులు పరిష్కరించాలని అన్నారు. డైలీవేజ్ వర్కర్ల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్లు ప్రమాదవాశాత్తు విధుల్లో మరణిస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి 30 శాతం పీఆర్సీని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్‌కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలపై 17 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. వేతనాలను వెంటనే విడుదల చేసి వర్కర్ల ఇబ్బందులను తొలగించాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్, పిడిఎస్‌యూ జిల్లా కోశాధికారి గణేశ్; , ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అభిమన్యు, సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, ఇఫ్టూ జిల్లా నాయకులు తోడేటి నాగేశ్వర్‌రావు, ఐఎన్టీయూసీ నాయకులు సత్యనారాయణ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్టును పరామర్శించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందుకు చెందిన మెట్రోఈవినింగ్ దినపత్రికలో పాత్రికేయురాలిగా పనిచేస్తున్న మహిళా జర్నలిస్టు కుమారి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఇల్లెందు ప్రెస్‌క్లబ్ సభ్యులు మంగళవారం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేశ్, ప్రెస్‌క్లబ్ సభ్యులు కుమారి కుటుంభ సభ్యులతో మాట్లాడుతూ ఏమాత్రం అధైర్యపడవద్దని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తమకు తెలియజేయాలని తెలిపారు. కుమారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ నుంచి ఆర్థిక చేయూతనందించారు. అంతే కాకుండా మెట్రో విలేకరులు రజినికాంత్, విజ్ఞాన్‌లు సైతం తమవంతు ఆర్థిక సహాయాన్ని చేశారు. ఉపాధ్యక్షులు రాజేశ్, కోశాధికారి మధు, సహాయకార్యదర్శి నందు, మహిళా జర్నలిస్ట్ జహరాబీ, సభ్యులు చారీ, భాస్కర్, సురేందర్‌బాబు, బాబు, సలీం, నజ్‌రాజ్, రవి, శివ, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్‌ను పరిశీలించిన చైర్మన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో చేపడుతున్న పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్‌లో బాగంగా మహబూబాబాద్ ప్రధాన రహదారిలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు శ్రద్ధవహించాలని తెలిపారు. ఇల్లెందు పురపాలకాన్ని చెత్తరహిత పురపాలకంగా తీర్చిదిద్దేందుకు పాలకులు అధికారులు ప్రత్యే దృష్టి సారించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను ఆరుబయట వేయకూడదని మున్సిపల్ చెత్తవాహనాల్లో మాత్రమే వేయాలని తడి, పొడి చెత్తను వేరు చేసి పురపాలక సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అత్యంత ప్రీతికరం కార్తీక సోమవారం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కార్తీక మాసంలో శివుడికి ఎంతో ప్రీతికరమైన సోమవారం రోజున భక్తులు ఆలయాలకు పోటెత్తారు. తెల్లవారు జామునే ఆలయాలకు చేరుకుని అభిషేకాలు, రుద్రాభిషేకాలు, అర్చనలు, పూజలు చేశారు. పట్టణంలోని హరిహర క్షేత్రంలోని శివలింగాలకు భక్తులు స్వయంగా అభిషేకాలను నిర్వహించి అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో నిర్వహించారు. అదే విధంగా కార్తీక దీపాలను వెలిగించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిష్టనియమాలతో, భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహిస్తున్నాని ఆ శివపార్వతుల ఆశీస్సులతో పరివారమంతా ఆయురారోగ్యాలతో, సుఖసంపదలతో ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి




గుండాల, నవంబరు 15 ప్రభాతవార్త : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఎన్‌డి జిల్లా నాయకులు ఎంపిపి ముక్తి సత్యం, హమాలీ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వై వెంకన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణా ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం ప్రధాన రహదారి గుండార్యాలీ నిర్వహించారు. పలు డిమాండ్స్‌తో కూడిన మెమోరండాన్ని తహసీల్‌దార్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో, వారికి హక్కులు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేసారు. నిత్యం బరువులు మోస్తూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమబోర్డును ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు దాటిన వారికి 5 వేలు పెన్షన్, డబుల్‌బెడ్‌రూం, ప్రమాదభీమా సౌకర్యాలను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ప్రభుత్వంపై దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎనగంటి రమేశ్, బాల్య కిరణ్, చేబోతు రవి, గడ్డం నగేశ్, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత కాంతారావు

### 5 కోట్ల 70 లక్షల నిధులతో బిటిరోడ్డు పూర్తి



గుండాల, నవంబరు 15 ప్రభాతవార్త : మండలంలోని కొడవటంచ నుండి నడింగూడెం గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం పూర్తి కావడంలో అభవృద్ధి ప్రధాత టిఆర్‌యస్ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు కృషి మరువలేనిదని పార్టీమండల కమిటి సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. బిటిరోడ్డు పనులను మంగళవారం ఆ పార్టీ మండల అద్యక్షులు తెల్లం భాస్కర్, మోకాళ్ళ వీరస్వామి తదితరులుపరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ కొడవటంచ నుండి నడింగూడెం వరకు రహదారిలేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్న నేపధ్యంలో ప్రజల అభీష్టం మేరకు రహదారికై ప్రతిపాదనలు పంపడంతో పిఆర్ నిధులు 5 కోట్ల 70 లక్షలు నిధులు మంజూరి చేయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయడంతో ఆయా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మండలంలో వాగులపై వంతెనలు, బిటి రోడ్లు, సిసి రోడ్లు, చెక్‌డ్యాంల పనులు త్వరితగతిన పూర్తిచేయడంలో ఈ మారుమూల మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. వర్షాకాలం వచ్చిందంటే మండలంలో వాగుల ఉధృతికి రవాణా వ్యవస్థ ఎక్కడికక్కడ నిలిపోయేదని ప్రస్తుతం ఎంఎల్‌ఏ రేగా కృషితో మండలంలో అలాంటి పరిస్థితులు ఇప్పుడు అంతగా లేవన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అజ్జు, ఇల్లెందు మార్కెట్ కమిటి డైరెక్టర్ కల్తి లింగయ్య, గొగ్గెల లక్ష్మినారాయణ, గడ్డం రమేశ్, రాములు, సుభాని, నర్సింహారావు, నాగరాజు, సతీష్, కృష్ణ, తిరుపతి, శ్రీను తదితరులుపాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి రూ.17.83 కోట్లు నిధులు మంజూరు

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే మెచ్చా

*దమ్మపేట, అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.17.83కోట్ల మేర నిధులు మంజూరి చేయడం జరిగిందిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరి చేయడంతో మంగళవారం హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, ఇతర మంత్రులను కలుసుకున్న మెచ్చా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముందుగా మెచ్చా నియోజకవర్గ సమస్యల పరిష్కారం కొరకు మంత్రులతో భేటి అయి నిధులు మంజూరి చేయించడం జరిగింది. అనంతరం మంత్రులతో కలిసి సిఎంను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ నియోజకవర్గంలోని



అశ్వారావుపేట మండలానికి కొండతోగు గ్రామానికి రోడ్డుమార్గం కొరకు రూ.98లక్షలు, జెడ్పీరోడ్డు నుండి గంగారం రోడ్డు మార్గం కొరకు రూ.70లక్షలు, నారంవారిగూడెం నుండి గుర్రాలచెరువు గ్రామానికి రోడ్డు మార్గం కొరకు రూ.1.78కోట్లు మంజూరి కాబడ్డాయని అన్నారు. అదే విధంగా దమ్మపేట మండలంలో లింగాలపల్లి నుండి బొజ్జవారిగుంపు గ్రామానికి రోడ్డు మార్గం కొరకు రూ.1.95కోట్లు, చలమప్పగూడెం నుండి తొట్టిపంపు వయా మల్లమ్మగుంపు రోడ్డుమార్గం కొరకు రూ.1.40కోట్లు, ములకలపల్లి మండలంలో జగన్నాథ పురం నుండి తోగ్గూడెం గ్రామానికి రోడ్డు మార్గం కొరకు రూ.2.85కోట్లు, మంగలిగుట్ట నుండి సుందరయ్య నగర్ రోడ్డు మార్గంకు రూ.1.06కోట్లు, రాజుపేట నుండి పాతగుండాలపాడు గ్రామానికి రోడ్డు మార్గం కొరకు రూ.1.65కోట్లు, జగన్నాథపురం నుండి ఎర్రగుంపు గ్రామానికి రోడ్డు మార్గం కొరకు రూ.46లక్షలు, అన్నపురెడ్డిపల్లి మండలంలో రంగాపురం నుండి గుంపెన గ్రామానికి రోడ్డు మార్గం కొరకు రూ.1.37కోట్లు, చంద్రుగొండ మండలంలో అయ్యన్నపాలెం నుండి బలికుంట రోడ్డు మార్గం కొరకు రూ.1.60కోట్లు, నల్లగండ్ల బోడు మార్గం కొరకు రూ.1.60కోట్లు మంజూరి కాబడ్డాయని అన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రతీ సమస్య పరిష్కారం కొరకు తన వంతు కృషిచేస్తానని, తెరాస ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం ప్రతీ అభివృద్ధి పనిని చేసి చూపించడం జరుగుతుందని అన్నారు త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక సమారాధన

## దేవాలయానికి పోటెత్తిన భక్తులు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

పట్టణ సమీప అంకమ్మ చెరువు కట్టపై వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన కార్తీక వన సమారాధనకు భక్తులు పోటెత్తారు. స్వామివారికి తెల్లవారుజామునుండి పురోహితుల ఆధ్వర్యంలో విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని జరిపారు. అశ్వారావుపేట, ఊట్లపల్లి, వేదాంతపురం,



తిరుమలకుంట, గుర్రాలచెరువు, దమ్మపేట, నారంవారిగూడెం, వినాయకపురం, పాపిడిగూడెం, కామయ్యలపాలెం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వన సమారాధనలో పాల్గొన్నారు. కాగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,



ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మహిపాల్, కోటగిరి సీతారామస్వామి, జారె ఆదినారాయణ, పైడి వెంకటేశ్వరావు, తాటి ప్రదీప్ తదితరులు అన్నసమారాధనలో పాల్గొన్నారు. పోలీస్‌లు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంఇఓ కృష్ణయ్య

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య పలు పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మద్యాహ్నాభోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం దొంతికుంట పాటశాలలో పనిచేస్తునన ఉపాధ్యాయులు వలపర్ల బాబూరావు కుమార్తె వీక్షిత పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ ఏర్పాటు చేయగా ఎంఇఓ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పడిపూజ

*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 12వ, రోజు కామేపల్లి వాస్తవ్యులు వలిపిన్ని శ్రీను వారి కుటుంబ సభ్యులు మంగళవారం పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీంతో మండల కేంద్రమైన కామేపల్లి అయ్యప్ప నామస్మరణతో మారుమోగిపోయింది. ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. అత్యత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన పడిపూజ, అన్నదానం కార్యక్రమంలో భాగం రామారావు స్వామి, తంగిల్లపల్లి తిరుపతయ్య స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, భూక్యా శ్రీను, కర్లపాటి రవి, దుంపటి ఉపేందర్ స్వామి, గొట్టం మురళిస్వామి, అయ్యప్ప



భక్తులు, గ్రామపెద్దలు తదితరులు విరివిగా పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశల వారీగా పోరాటం

*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని వెంటనే సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మ డిమాండ్ చేశారు.క టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శనలో ఆమె ప్రసంగించారు. 2004లో దేశ వ్యాప్తంగా కేజీబీవీ వ్యవస్థ ఏర్పాటు అయిందని, ఇంత వరకు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని ఆరోపించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పోరాటంలో భాగంగా జిల్లాలోని అన్ని కేజీబీవీల ఎదుట నిరసన ప్రదర్శన, ఈ నెల 26న కలెక్టరేట్ ముందు ధర్నా, డిసెంబర్ 3న హైదరాబాద్ డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కేజీబీవీల్లో వ్యవస్థను రద్దు చేయాలని, గురుకుల ఉపాధ్యాయులతో సమాన వేతనం ఇవ్వాలని, లీవ్ రూల్స్, సర్వీస్ రూల్స్ రూపొందించాలని, రాత్రి విధులలో మ్యాట్రిలను నియమించాలని ,ఎస్ఓలకు మోడల్ స్కూల్ నిర్వహణ బాధ్యతలను తొలగించాలని అన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, జి.విద్యాసాగర్, ఎండి మున్వర్ అహ్మద్, జి.వెంకటేశ్వర్లు, హరీష్, సుధాకర్, సుందర్, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆలయ భూముల సర్వే ప్రారంభం



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థాన భూములను మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ సహాయ కమీషనర్ సులోచన ఆద్వర్యంలో సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూదేవాలయ భూములను సర్వే చేస్తూ హద్దులను గుర్తిస్తున్నామని, సరిహద్దు రైతులు సహకరించాలని కోరారు. సర్వే పూర్తి చేసి త్వరలోనే రిపోర్టు తయారు చేయనున్నట్లు ఆమె తెలియజేశారు. ఈమె వెంట తహశీల్దార్ భద్రకాళి, భూ కొలతలు, రికార్డుల కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమ కుమారి, ఆర్.ఐ మధు, ఆలయ మేనేజర్‌వి.రమణ, ఆలయ సిబ్బంది, అటవీ అధికారులు ఉన్నారు.

# పెద్దగొల్లగూడెంలో ఆయుర్వేద వైద్య శిబిరం



*దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. నాగుపల్లి ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యాధికారిని డాక్టర్ సిహెచన సుధారాణి సుమారు 130 మంది రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా వారికి పలు ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ శిబిరంలో సర్పంచ్ నాగమణి, కార్యదర్శి ఎంవి మహేంద్ర, ఫార్మాసిస్ట్ కె రామకృష్ణ, ఆశా కార్యకర్త, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ చట్టాలకు తూట్లు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:*

అటవీ పరిరక్షణ పేరుతో కేంద్ర ప్రభుత్వం 2022 పేరుతో తెచ్చిన చట్టం పేరుతో పాత అటవీ చట్టాలకు తూట్లు పెడుతుందని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు జి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తోగ్గూడెం, దిబ్బగూడెం గ్రామాలలో కేంద్రం తెచ్చిన నూతన చట్టాలకు సంబంధించిన ప్రతులను దగ్ధం చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన అటవీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా అర్జున్, కుర్సం పోతురాజు, రామజోగి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎస్సార్ నిధులతో ఉసిరికాయలపల్లికి మహర్దశ

**-రూ. 72 లక్షలతో అభివృద్ధి పనులు**

**-సర్పంచ్ బన్సీలాల్**

*కారేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ ఓసి ప్రభావిత గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు సిఎస్ఆర్ నిదుల కింద రూ. 72లక్షలకు పైగా నిదులు కేటాయించినట్లు ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్ అన్నారు. శనివారం కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆయన మాటా ్లడుతూ ఉసిరికాయలపల్లి పంచాయతీ అభివృద్ధి కోసం పలు మార్లు సింగరేణి అధికారులకు విజ్ఞాపనలు చేసిన క్రమంలో అధికారులు స్పందించి నిధులు కేటాయించటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ప్రజలు సాగునీటికి ఇబ్బంది పడకుండా మినరల్ ప్లాంటు కోసం రూ. 5లక్షలు,సిసి రోడ్ల నిర్మాణాలకు రూ. 15లక్షలు కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా రైతులు పండించిన ధాన్యం నిల్వ చేసుకునే క్రమంలో గోడౌన్ నిరా ్మణానికి రూ. 15లక్షలు, ప్రధాన వీధుల్లో సోలార్ లైట్ల ఏర్పాటుకు రూ. 12లక్షలు,సైడ్ డ్రైన్ల నిర్మాణానికి రూ. 15లక్షలు మంజూరి చేసినట్లు చెప్పారు. పంచాయతీలో రైతులకు సాగునీరు అందించే క్రమంలో రెండు చెక్‌డాంల నిర్మాణానికి రూ. 10లక్షలు సిఎస్ఆర్ నిధుల ద్వారా ఏర్పాటుచేస్తామన్నారు. ప్రజల అవసరాలను తీర్చే క్రమంలో తన వంతు కృషి చేస్తున్నామన్నారు ప్రతి పంచాయతీలో క్రీడామైదానం ఏర్పాటుచేయాలనే ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతువద్ద నుండి 5 సంవత్సరాలు లీజుగా తీసుకుని క్రీడామైదానం పనులను చేపడుతున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున పంచాయతీ పారిశుధ్యపనులు నిర్వహిస్తూ దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని తడి,పొడి చెత్తలను తీసివేసే క్రమంలో పంచాయతీ ట్రాక్టర్ వీధుల్లోకి వచ్చినపుడు వినియోగించుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ మంజూరు చేసిన నిధులకు సంబందించి సివిల్ ఇంజనీర్ ,జియాలజిస్టులు సర్వే శనివారం సర్వే చేసారని త్వరలోనే ఈ నిదులకు సంబందించి టెండర్లు పూర్తయ్యాయని పనులు త్వరలో

# అధికారులూ.. మా సమస్యను పరిష్కరించరా...

**-పరిహారం ఇవ్వరు...రైతుబంధు రాదు -పరిహారం కోసం పడిగాపులు-ఆర్లేళ్లైయినా అందని నష్టపరిహారం**

**-కలెక్టర్ గారూ.. ఇదెక్కడి న్యాయం..? -బాధితుల గోడు**

*కారేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

ఎన్నో నెలలుగా నష్టపరిహారం కోసం మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్న మా గోడును పట్టించుకునే నాదుడే లేడు. పరిహారం కోసం పడిగాపులు కాస్తున్నా మా పరిసి ్తతి ఏంటి..ఇదెక్కడి నా ్యయం అంటూ బాధిత రైతులు జిల్లా కలెక్టర్ సారును వేడుకుంటున్న వైనమిది... చెక్‌డాం నిర్మాణం కోసం సేకరించిన భూములలో మిగతా భూములను కూడా తొలగించటంతో రైతుబంధు రావటం లేదని బాదిత రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండల పరిదిలోగల గేటుకారేపల్లి, విశ్వనాదపల్లి, కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీలకు సంబందించి 61 మంది రైతుల నుండి 41 ఎకరాల 31 కుంటల భూమిని చెక్‌డాం నిర్మాణం కోసం రూ. 5కోట్లకు పైగా నిధులతో చెక్‌డాం నిర్మాణం పూర్తిచేసారు. కాల్వలకు రైతులకు నష్టపరిహారం అందించే క్రమంలో రూ. 30 కోట్లు మంజూరి చేసారు. చెక్‌డాం నిర్మాణం కోసం 2016లో అప్పుడు మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు హామీతో రైతులు భూములను ఇచ్చారు. చెక్‌డాం నిర్మాణం పూర్తయి 6 సంవత్సరాలు గడిచినప్పటికీ రైతులకు నేటికి నష్టపరిహారం చెల్లించలేదు. ఇదిలా ఉండగా రైతులు చెక్‌డాం నిర్మాణం కోసం ఇచ్చిన భూములతోపాటు తమకున్న మిగిలిన భూములను సైతం రికార్డులనుండి తొలగించటంతో రైతుబంధు పథకం ఆ రైతులకు వర్తించటం లేదు. చెక్‌డాం కోసం ఇచ్చిన భూములను తొలగించి మిగతా వాటికైనా రైతుబంధు వర్తించదా అని ఎంఆర్ఓ కార్యాలయం చుట్టూ రైతులు తిరుగుతున్నారు. నష్టపరిహారం కింద తాతా నాగేశ్వరరావు పేరు మీవ టోకెన్ నంబరు 517121తో 19.6.2020లో రూ. 3కోట్ల 11 లక్షల 42వేలను ఫైనాన్స్ శాఖకు పంపారు. దీనికి సంబందించి ఇప్పటివరకు డబ్బులు విడుదల కాలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు పరిహారం ఇవ్వకపోగా ఉన్న భూములను నిలుపుదల చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. శుక్రవారం మండల రెవిన్యూ కార్యాలయానికి వచ్చిన తాతా నాగేశ్వరరావు, ముత్తయ్య , ఓ మహిళారైతు తమ వద్దనున్న పట్టాదారు పాసుపుస్తకాలు చూపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కలెక్టర్ గారు ఈ విషయంలో జోక్యం చేసుకుని మాకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు మిగతా భూములకు సంబందించి తొలగించిన భూములను పట్టాదారు పాసుపుస్తకంలో చేర్చి రైతుబంధు అమలు చేయాలని కోరుతున్నారు.

# రేకుల షెడ్డులోనే నివసిస్తున్న గిరిజన కుటుంబాలు

**-అనుమతుల కోసం గిరిజనుల నిరీక్షణ-రంగురాళ్లబోడు గిరిజనుల వ్యధ**

*కారేపల్లి, నవంబర్ 15 , ప్రభాతవార్త*

ఎన్నో సంవత్సరాలుగా ఏజెనీ ్స మారుమూల ప్రాంతంలో పూరిగుడెసలు ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న గిరిజన కుటుంబాలు సంవత్సరాల తరబడి ఎండకు ఎండి వర్షాలకు తడిసి పక్కా ఇల్లు నిర్మించుకోవాలంటే అనుమతులు లేకపోవ డంతో రేకులు ఏర్పాటుచేసుకుని జీవనం కొనసాగిస్తున్నా అధికారులెవ్వరూ పట్టించుకోకవ ోవడం విస్మయం కలిగిస్తుంది. మండలంలో చిట్టచివరి గ్రామంగా గేటురేలకా యల పల్లి పంచాయతీ రంగురాళ్లబోడు గ్రామం దుస్తితి. ఉమ్మడి రేలకాయలపల్లి పంచాయతీలో గల ఈ గ్రామం నేడు గేటురేలకాలయపల్లి పంచాయతీ పరిధిలోనికి వచి ్చంది. 55 గిరిజన కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. ఒకపుడు ఈ గ్రామానికి వెళ్లాలంటే రహదారి సౌకర్యంలేక రెండు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఎట్టకేలకు ఇటీవలే రహదారి మార్గానికి ఎన్నో కష్టనష్టాలు ఒనర్చి బిటి రహదారి ఏర్పాటు చేసారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమీ యని చందంగా గిరిజనులకు ఇళ్లు మంజూరి అయినా అటవీ అధికారులు మాత్రం అనుమ తులు ఇవ్వకపోవడం ఆ కుటుంబాలకు శాపంగా మారింది. ఇటీవల ఈ గ్రామానికి విచ్చేసిన ఎంపిడివో చంద్రశేఖర్‌కు గ్రామస్తులు తమకు డబుల్ బెడ్ ఇళ్లు కావాలని మొరపెట్టుకున్నారు ఈ విషయాన్ని అధికారుల కు తెలుపుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వారు పోడుసాగు చేసుకుని ఆర్ఓఆర్ పటా ్టల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా అధికారులు స్పందిం చి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని గిరిజన కుటుంబాలు తమ గోడును విన్నవిం చుకుంటున్నారు. ఈ గ్రామానికి సంబందించి వైద్య సౌకర్యం ఏర్పాటుచేయాలని ఎంపిడివోను కోరగా సబ్‌సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. కనీసం గిరిజన కుటుంబాలు నివాసయో గ్యానికి అనుగుణంగా జిల్లా అధికారులు చొరవ తీసుకుని ఇళ్లు మంజూరు అయ్యేలా చూడాలి ్సన అవసరం ఎంతైనా ఉంది.

## సూపర్‌స్టార్ కృష్ణకు పలువురు సంతాపం

*వైరా, నవంబర్15, ప్రభాతవార్త:* ప్రముఖ సినీనటుడు సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ ఇక లేరని తెలిసి అభిమానులు మిత్రమండలి సభ్యులు లయన్స్ సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నటుడిగా నిర్మాతగా దర్శకుడిగా తెలుగు వెండితెర కౌబాయ్‌గా 350కు పైగా సినిమాల్లో నటించి అభిమానుల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కృష్ణ మృతి సినీ రంగానికి తీరని లోటని సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, సీతారాములు, వనమా విశ్వేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కట్టా కృష్ణార్జున్‌రావు, నూతి వెంకటస్వామి, డివిఎస్.నారాయణ, ఊరుకొండ వెంకటేశ్వరరావు, షేక్ పాషా, వై.బుచ్చిరామారావు, నూతి సత్యనారాయణ, షేక్ సోందు సాహెబ్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, చింతనిప్పు మురళి, దాసురా కుటుంబరావు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల పుల్లయ్య, కట్ల సంతోష్, కట్ల శ్రీకాంత్, కంభంపాటి సత్యనారాయణ, కట్ల రంగారావు ఉన్నారు.




## సొసైటీలో క్లీన్ అండ్ గ్రీన్



*కారేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా కారేపల్లి సొసైటీలో మంగళవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ఆవరణను పరిశుభ్రం చేయడం, నీటి లీకేజి మరమ్మత్తులను చేపట్టారు ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు డిఏపి పొటాష్ యూరియా, 15.15.15 అందుబాటులో ఉంచామన్నారు. సొసైటీ పరిధిలో కారేపల్లి క్రాస్‌రోడ్, సీతారాం పురం గ్రామలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల ; డైరక్టర్లు తోటకూరి రాంబాబు అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, బానోతు హీరాలాల్, వడ్డే ఆదిలక్ష్మి, ఇల్లంగి పాప, సిసిఓ బొల్లు హన్మంతరావు పాల్గొన్నారు

## సోందును పరామర్శించిన భట్టీ



*వైరా,నవంబర్15,ప్రభాతవార్త:*

వైరాలోని సీనియర్ రాజకీయ నాయకులు షేక్ సోందుసాహెబ్ ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న మధిర శాసనసభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టీవిక్రమార్క ఇంటి వద్ద వారిని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల ఆకస్మికంగా మరణించిన షేక్ ఘని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ నాయకులు మాలోతు రాందాస్‌నాయక్, మండల పార్టీ కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి, జిల్లా నాయకులు పోట్ల నాగేశ్వరరావు, వడ్డే నారాయణ, రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, దాసరి దానియేలు, బాలాజినాయక్, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్యచౌదరి, పొదిలి హరినాధ్, ఫణితి శ్రీను, పమ్మి అశోక్, గుగులోతు రాము, పువ్వాళ్ళ రాము, పమినమ వెంకయ్య, వీరయ్య, షేక్ అఫ్జల్ తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రసాద్

*వైరా,నవంబర్15,ప్రభాతవార్త:*



మండలంలో పట్టు నిలుపుకోవడమే లక్ష్యంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అడుగులు ముందుకు వేస్తుంది. అధికార పార్టీ అభ్యర్థులకు ధీటైన వారిని నియామకం చేస్తుంది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలమ్మ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్‌బాబు వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అధ్యక్షులను నియమించడం జరిగింది. అందులో భాగంఆ సోమవారం మండల అధ్యక్షుడిగా పివిఎం ప్రసాద్(పెరుగు ప్రసాద్)ను నియమిస్తూ జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెరుగు ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం పార్టీ నిర్మాణం కోసం జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్‌బాబు సారధ్యంలో కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.




# ప్రజా జీవితంలో ప్రధాన భాగమైన ఆర్టీసిను ఆదరించండి

**ఆర్టిసి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**

*కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

దూరాలను దగ్గర చేస్తూ మీ అవసరాలకు ఆసరాగా 90 ఏళ్ళుగా సురక్షిత సేవలు అందిస్తూ మీ మనసులు గెలుచుకున్న ఆర్టిసిను ఆదరించాలని సత్తుపల్లి ఆర్టిసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం మండల పరిధిలోని ముగ్గ వెంకటాపురం గ్రామపంచాయితీలో సర్పంచ్ కువ్వారపు విజయరావు అధ్యక్షతన జరిగిన ప్రజల వద్దకు ఆర్టిసి అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ తిరువూరు టూ ఖమ్మంకు ముగ్గ వెంకటాపురం మీదుగా ప్రతి రోజు ఖమ్మం, సత్తుపల్లి డిపో బస్సులు తిరుగుతున్నాయని, ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టిసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆమె కోరారు. కార్తీక మాసం సందర్భంగా నీలాద్రికి ప్రతి రోజు



ఉదయం. గం. 6.30లకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆర్టిసి సంస్థ ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తుందని, ఉచిత్ బస్‌పాస్‌లు 1 నుండి 10వ తరగతి చదివే బాలికలు 18 సంవత్సరాల్లోపు వారికి, 1 నుండి 7వ తరగతి వరకు చదివే బాలురు 12 సంవత్స రాల్లోపు వారికి, దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు, వీటితో పాటు డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా సురక్షిత ప్రయాణం కొరకు ఆర్టిసి బస్సులలో ప్రయాణం చేయాలని కోరారు. సత్తుపల్లి నుండి తిరుపతికి ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. వారం రోజులు ముందుగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్న వారికి రూ. 300/-లు అదనంగా చెల్లిస్తే దర్శనం టికెట్లు కూడా అందించనున్నట్లు తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఆదివారం రాత్రి గం. 9.00లకు సత్తుపల్లి నుండి అన్నవరంకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. పంచారామాలకు కూడా ప్రతి ఆదివారం రాత్రి గం. 9.00లకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి నట్లు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కువ్వారపు విజయరావుతో పాటు సిహెచ్. పుల్లారావు, చింతకాయల పుల్లమ్మ, చింతకాయల పద్మ, వీరభద్రం, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి, శాంసన్ పాల్గొన్నారు.

# హక్కుదారులైన మిగతా పోడు రైతులకు ఉమ్మడి పట్టా చేయాలి

*పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామచంద్రాపురం పోడు రైతుల ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డిఓ, తహాశీల్దార్‌లకు పలు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోంద్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కేసరి రాంబాబు మాట్లాడుతూ అటవీహక్కుల చట్టం ప్రకారం 1980 నుంచి సాగుచేస్తున్నటువంటి భూమిని ఆ గ్రామానికి చెందిన గిరిజనేతరుడు ఆక్రమించుకుని కొంత మంది బినామీ పేర్లతో జామాయిల్ సాగు



చేస్తున్నాడని, ఆ భూమి 72 మందికి సంబంధించిన ఉమ్మడి భూమి అని అన్నారు. 9 మంది గిరిజనుల పేపర్లతో క్లైం నెంబర్స్ ఇవ్వబడి పట్టాలు కూడా జారీచేసి రైతుబంధు కూడా వస్తుందని, దాన్ని వెంటనే రద్దుపరచి హక్కుదారులైన మిగతా పోడు రైతులకు ఉమ్మడి పట్టా చేయాలని కోరారు. ఆదివాసీలకు ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేయాలన్నారు. స్పందించిన ఆర్డిఓ తగు విచారణ జరిపి అందరికీ న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడే రాంబాబు, తాటి రామకృష్ణ, తాటి రామారావు, తాటి రాజారావు, కొర్సా ప్రభాకర్, తాటి నాగేశ్వరరావు, దారబోయిన ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సెంట్రల్ సర్వీస్ అధికారులు ఐదు రోజుల మకాం

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 15*

మండల పరిదిలోని పినపాకలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అమలు చేస్తున్న తీరును తెలుసుకోవడం కోసం సెంట్రల్ సర్వీస్ ట్రైనీస్ అధికారులు హాజరయ్యారు. ఈ మేరకు గ్రామంలో జరుగుతున్న పనులు స్వయంగా పరిశీలించి సంబందిత అదికారులతో సమీక్ష జరపడం కోసం ఈ నెల 15 నుండి 19వరకు గ్రామంలోనే ఉన్నతాధి కారులు సమావేశాలు నిర్వహించన ్నారు గ్రామీణ ప్రాంతాల సి ్తిగతులు, పంచాయతీల పరిపాలన, ప్రబుత్వ పాఠశాలల పనితీరు, అంగన్వాడీ సెంటర్‌నుండి పంపిణీ చేసే పౌష్టికాహారం, స్వయం సహాయక సంఘాల అమలు తీరు, రైతుబందు అమలు, కళ్యాణలక్ష్మి



లబ్దిదారుల వివరాలు, గ్రామంలో తాగునీరు సాగునీరు, విద్యుత్ సరఫరాపై స్వయంగా అదికారుల నుండి వివరాలు సేకరించి అమలు చేస్తున్న తీరుపై సమీక్ష జరపనున్నారు దీనికి సంబందించి సెంట్రల్ సెక్రటరియేట్ ఉద్యోగులు మయాంకరావత్, పియు చెంగాని, రాజు కుమార్ రంజన్, సుమిల్‌వర్మ సమీక్ష జరపడం కోసం రైతువేదికను ఎంచుకున్నారు. అయితే వారికి



ఎంపిడివో బి రవీంద్రారెడ్డి, ఎంపిఒ కె శ్రీదేవి, సర్పంచ్ స్వరాజ్యం, కార్యదర్శి రమేష్, పూర్తి సహకారం అందిస్తున్నారు. గతంలో సివిల్స్ సర్వీస్‌కు చెందిన అదికారులు తెలగవరంలో శిక్షణ నిమిత్తం రాగా రెండో దఫా సెంట్రల్‌సర్వీస్ అదికారులు శిక్షణ నిమిత్తం పినపాకపై దృష్టిసారించారు. శిక్షణ కాలం వారికి ఎంతవరకు దోహదపడతుందో వేచిచూడాల్సి ఉంది.

## గోపాలపేటలో సిపిఎం జెండా ఆవిష్కరణ

*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 15*



దేశంలో, రాష్ట్రంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని నల్లగొండలో జరుగుతున్న 3వ రాష్ట్ర మహాసబలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం రాత్రి తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంఇలో సిపిఎం జెండాను ఎగురవేసారు. గ్రామ సర్పంచ నల్లమోతు మోహనరావు ఆద్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్బంగా జెండాను రైతు సంఘం సీనియర్ నాయకులు పేరసాని సత్యనారాయణ ఎగురవేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సమస్యలపై తమ పార్టీ నిరంతర పోరాటాలు చేస్తుందని తెలిపారు నల్లగొండలో జరిగే సభలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘ నాయకులు పేరసాని వెంకటయ్య, కూచిపూడి రమేష్, నాగేశ్వరరావు, కొమ్మూరి గోపాలరావు, సాయిన్ని వెంకటేశ్వరరావు, దొడ్డపిన్ని నాగేశ్వరరావు, గుండ్ల కృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న వైస్ ఎంపిపి



*తల్లాడ, ప్రబాతవార్త, నవంబర్ 15*

తల్లాడ మండలం రామానుజవరంలో కర్నాటి ప్రబాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారుడు, రామానుజవరం మాజీ ఉపసర్పంచ్, యన్నం శ్రీనివాసరెడ్డి శ్రీలక్ష్మీ దంపతులచే అయ్యప్పస్వామికి పలు రకాల పూలు, ఫలరసాలతో పూజలు, అభిషేకాలు చేసారు. కన్నుల పండువగా పడిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శీలం శివపార్వతి, గణేష్ రవి, సరికొండ సాంబశివరాజు, మొగులోజు రమేష్, నాగేశ్వరరావు, పుల్లారావు, సాయిరెడ్డి, భవానీలు అయ్యప్ప మాలాధారులు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రీన్ బెల్ట్ ఇవ్వనందుకు ఎల్లంకి ఎస్టేట్ బ్రౌండరీకు ట్రంచ్ ఏర్పాటు



*కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన ఎల్లంకి ఎస్టేట్స్ లే అవుట్‌లో నిర్వాహకులు గ్రీన్ బెల్ట్ ఇవ్వనందుకు గాను మంగళవారం ట్రంచ్ కొట్టించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాను సాధించాలి



*కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

విద్యార్థులను తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని రూరల్ సీఐ హనోక్ విద్యార్థులను కోరారు. మంగళవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని, తల్లిదండ్రుల యొక్క ఆశయాలను, ఆశలను, లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రత్యేక లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇప్పటినుంచే పలు రంగాలలో ఒక ఆలోచనకు వచ్చి లక్ష్యాలను సాధించేందుకు విద్యారంగంలో ముందుకెళ్ళాలని కోరారు. విద్యార్థులు ఆశ్రమ వసతి ఆవరణలో ఇబ్బందులు ఏవైనా ఉన్నట్లైతే 100కు ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి విజయనిర్మల, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ కృష్ణ మృతిపట్ల అభిమానుల సంతాపం



*పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

సూపర్ స్టార్ కృష్ణ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రమైన వియం. బంజర్ రింగ్ సెంటర్లో కృష్ణ అభిమానులు మంగళవారం అల్లూరి సీతారామరాజు గెటప్‌తో ఉన్న కృష్ణ ఫ్లెక్సీకి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. తమ అభిమాన హీరో కృష్ణ అకస్మిక మరణం తమను కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు గోపిశెట్టి లక్ష్మీనారాయణ, గోపిశెట్టి రమేష్, నాయుడు పటేల్, చావల వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, రేపాకుల కృష్ణయ్య, మరీదువాసు, వంగా చెన్నారావు పాల్గొన్నారు.

## నేడు అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన

**కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:** పండితాపురం గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పత్తి చేనులో అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై క్షేత్ర దినోత్సవంను నూజీవీడు సీడ్స్, వ్యవసాయ శాఖ వారిచే బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి మంగళవారం తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# తొలిమెట్టు అమలును పరిశీలించిన అదనపు కలెక్టర్

***తిరుమలాయపాలెం, ప్రభాతవార్త:***
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి మంగళవారం పాఠశాలల ఆకస్మిక తనిఖీలు చేసి తొలిమెట్టు కార్యక్రమ అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామ మండల ప్రజాపరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, బీరోలు గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలల తనిఖీలు చేశారు. విద్యార్థులు ఎలా చదువున్నది, వారి నోట్ పుస్తకాలు, ఉపాధ్యాయుల బోధనా



విధానాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులు రాసిన పరీక్షలు, ఉపాధ్యాయులచే పత్రాలు దిద్దినది, ఎన్ని మార్కులు వేసినది ఆమె పరిశీలించారు. తరగతి గదిలో కూర్చొని బోధనా విధానాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థుల మౌకిక సామర్ధ్యాల పెంపు ఉద్దేశ్యంగా తొలిమెట్టు కార్యక్రమం రూపొందించబడిందని, కార్యక్రమ విజయవంతానికి తమ వంతు కృషి చేయాలని ఆమె అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా మండల విద్యాధికారి రామాచారి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారిణి జ్యోతి, ఏఎంఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పై తమ్మినేని వాఖ్యానాలు తగదు



***నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:***
తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించడం తగదని నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నల్లమాసు మల్లయ్య వెల్లడించారు. తమ్మినేని వ్యాఖ్యానాలను వారు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నేలకొండపలి ్ల నందు మండల టిడిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల టిడిపి ఆధ్యక్ష, కార్యదర్శులు ఆరెకట్ల కొండలరావు, నల్లమాసు మల్లయ్య మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ సహకారంతో తమ్మినేని వీరభద్రంను ఎంపిగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిన విషయంను మర్చిపోయారని వారు చెప్పారు. 2014లో తెలుగుదేశంకు 15 సీట్లు వచ్చాయని, 2018లో ఖమ్మం జిల్లాలో 2సీట్లు వచ్చాయని వారు అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాలకు రిజర్వేషన్‌లు కల్పించిందని వారు చెప్పారు. ప్రతి చిన్న విషయానికి ధర్నాలు చేసిన సంగతిని సిపిఎం పార్టీ వారు మర్చిపోయారని వారు అన్నారు. తెలుగుదేశం పార్టీ పై తప్పుడు వ్యాఖ్యానాలు చేయవద్దని వారు చెప్పారు. ఈ సమావేశంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు గుండు శ్రీను, మాజీ ఎంపిపి తీగ వెంకటేశ్వర్లు, టిడిపి బిసిసెల్ అధ్యక్షుడు నూకా హనుమంతరావు, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కుక్కల ఆనందరావు, టిడిపి మహిళా విభాగం జిల్లా నాయకురాలు వంకాయలపాటి పద్మ, టిడిపి మండల నాయకులు కారంగుల వీరబాబు, గోగినేని వెంకట సీతారామారావు, పావులూరి వెంకటేశ్వరరావు, కోలేటి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణకు కాంగ్రెస్ నేతల నివాళి



***నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:***
ఇటీవల నేలకొండపలి ్ల గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ మ్రాతృవియోగంకు గురైనారు. రాయపూడి నవీన్ మాతృమూర్తి రాయపూడి అన్నపూర్ణ దశదిన కార్యక్రమం మంగళవారం నేలకొండపలి ్లలోని వాసవి భవన్‌య నందు జరిగింది. ఈ సందర్భంగా మృతురాలు రాయపూడి అన్నపూర్ణ చిత్రపటం వద్ద పలువురు కాంగ్రెస్ నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో టిపిసిసి కమిటి ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్‌సెల్ అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రెస్ నాయకులు కట్టెకోల నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, భూక్య చిన్న, సూరేపల్లి రవి, పొట్టపింజర రవి, ఉన్నం వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు పగిడికత్తుల సుదర్శన్, వీరబాబు, పాల్తియా రాజ, వీరు, సంతోష్ తదితరులు ఉన్నారు.

# క్షేత్రస్థాయి పరిశీలన చేసిన కేంద్ర అధికారుల బృందం

***నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:***
గ్రామీణ ప్రాంతాలలోని పరిస్థితుల పై అధ్యయనం చేసేందుకు పార్లమెంట్ సెక్రటేరియేట్‌లో విధులు నిర్వహిస్తున్న కేంద్ర అధికారులు మిధున్‌బర్మన్, పియుష్‌సింగ్, పవన్, జితేంద్రసింగ్ బృందం మంగళవారం మంద్రాజుపలి ్ల, బోదులబండ గ్రామాలలో క్షేత్రస్థాయి పరశీలన చేసేందుకు విస్తృతంగా పర్యటించారు. గ్రామ అధికారులతో వారు సమావేశాలు నిర్వహించారు. డ్వాక్రా గ్రూప్‌ల గురించి వివరాలు తెలుసుకున్నారు. మంద్రాజుపల్లి చెరువును పరిశీలించారు. చెరకు తోటల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీస్త్రీలకు ఏరకమైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారని గర్భిణీస్త్రీలను, ఆశ వర్కర్‌లను వారు అడిగి తెలుసుకున్నారు. నెల



నెల నగదు పంపిణీ చేస్తే బాగుంటుందని వారు సూచించారు. బోదులబండ పిహెచ్‌సిని వారు సందర్శించారు. హస్పిటల్‌లో ఉన్న వైద్య సదుపాయాలను వారు డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. గ్రామ వీధులలో వారు తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పధకాల అమలు తీరును వారు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ శివారులో ఉన్న వరి పొలాలను వారు పరిశీలించారు. బోదులబండ



ప్రభుత్వ ఉన్నత పాటశాలను వారు సందర్శించారు. ఉపాధ్యాయులు విద్యాభోదన ఏవిధంగా చేస్తున్నారో వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మంద్రాజుపలి ్ల గ్రామ సర్పంచ్ నెల్లూరి అనురాధ, బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ విరాళం

***తిరుమలాయపాలెం,నవంబర్ 15, ప్రభాతవార్త :***
మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. బచ్చోడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మతల్లిట గుడి నిర్మాణానికి రూ. 3లక్షలను గ్రామస్తుల సమక్షంలో విరాళంగా అందజేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను అండగా నిలబడతానని ప్రజల ఆశీర్వాదం, భగవంతుని ఆశీస్సులు ఉన్నంత వరకు సేవ చేస్తానని తెలిపారు. గ్రామస్థులంతా ఉమ్మడిగా ఉంటూ ముందు కూడా ఐక్యమత్యంగా ఉంటూ ఇదే ఆనావాయితీని కొనసా గించి పలు గ్రామాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఆ దేవదేవుని దీవెనలతో ముదిరాజ్ సోదరులందరూ సుఖ



సంతోషాలతో సుభీక్షంగా జీవించాలని ఎంఎల్ఏ కందాళ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో రామసహాయం అరవింద్‌రెడ్డి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల యాదగిరి,. మత్స్యకారులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



***ఖమ్మం రూరల్,నవంబర్ 15 ప్రభాతవార్త:***
ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామానికి చెందిన పొల్ల కోటేశ్వరరావు గుండెపోటుతో ఇటీవల మరణించగా, మృతుని కుటుంబానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహకారంతో రవన్న యువసేన ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మృతుని కుటుంబానికి కొంత చేదోడుగా ఉండేందుకు చేయూత నందిచటం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రవన్న యువసేన సభ్యులు నానాబాల హరీష్, దోసపాటి కిరణ్‌కుమార్, గోపి నాయుడు, యాస ఉమేష్, శ్రవణ్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని నియమించాలని వినతి

***నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:***



నేలకొండపలి ్ల ప్రభుత్వ హస్పిటల్ నందు వైద్య సిబ్బంది కొరతను నివారించి, అవసరమైన వైద్యులను, సిబ్బందిని వెంటనే నియమించాలని సకల జనుల జాతీయ పార్టీ అధ్యక్షుడు పాపిట్ల రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వీరబాబు, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు, పాలేరు ఇంచార్జ్ డిఎల్ రాంబాబు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మం నందు డిసివోకు వారు వినతిపత్రం అందచేసారు. నేలకొండపల్లి హస్పిటల్‌లో వైద్య సిబ్బంది తగినంతగా లేనందున రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



***ఖమ్మం రూరల్,నవంబర్ 15 ప్రభావార్త:***
మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన గొడ్డుగొర్ల నాగమణి మంగళవారం మరణించడంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ సభ్యులు వరప్రసాద్, సుడాచైర్మన్ గూడ సంజీవరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లపునేని భాస్కర్‌రావు, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లపునేని రమణయ్య, కార్యదర్శి గొడ్డుగొర్ల వెంకన్న, ఎంపీటీసీ గొడ్డుగొర్ల వెంకటేశ్వర్లు, చెరుకూరి మురళి, తీగల రమేష్, బుచ్చిరాములు, శాఖ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

## బాలింతల పౌష్టికాహారంపై ఆరా...?

***తిరుమలాయపాలెం, నవంబర్ 15, ప్రభాతవార్త :***
మండల పరిధిలోని మహమ్మదాపురం అంగన్వాడీ సెంటర్‌నీ ఆకస్మిక తనిఖీ చేసి నిర్వాహకుల సేవలు, పూర్వప్రాథమిక విద్య, పసిపిల్లల ఆరోగ్యం, ఫౌష్టికాహారం గురించి అంగన్వాడీ టీచర్ శ్వేతని అడిగి తెలుసుకున్నారు. దాదాపుగా 30నిమిషాల పాటుగా అంగన్వాడీ సెంటర్‌లో గడిపారు. గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, ఏఎంవో రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలు పెంచేందుకే తొలిమెట్టు

**-సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



*ఖమ్మం,నవంబర్ 15 ప్రభాతవార్త:*

విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో విద్యాధికారులు, తొలిమెట్టు నోడల్ అధికారులతో తొలిమెట్టు కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యఆసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 44,486 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో 84 మంది మండల రిసోర్స్ పర్సన్‌కు, మండల స్థాయిలో 2,293 మంది ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమ అమలుపై శిక్షణ ఇచ్చినట్లు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు కార్యక్రమ అమలు పర్యవేక్షణకు అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం,పదాలు చదవడం, బేసిక్ మ్యాథ్స్‌పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలి, రాయాలి అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. చదవులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని వందశాతం సాధనకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య,సిఎంఓ రాజశేఖర్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ,ఏఎంఓ రవికుమార్,మండల విద్యాధికారులు, తొలిమెట్టు నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

*పినపాక ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాచలం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రాజ్‌కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వైద్య సిబ్బంది గర్భిణి స్త్రీల ఆరోగ్యానికి సంబంధించి పలు సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందిస్తూ కృత్రిమ ఆపరేషన్ పద్ధతిని తగ్గించి సాధారణ కాన్పులు సంఖ్య పెరిగేలా ప్రోత్సాహించాలని సూచించారు. వైద్యశాలలో పెరుగుతున్న ఓపి సంఖ్యను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ప్రాథమిక వైద్యాధికారి వైద్యులు శివకుమార్, హెచ్ఈఓ వీసాల కృష్ణయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, స్థానిక సర్పంచ్ గోగ్గుల నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మన జిల్లాకు ప్రభుత్వ వైద్యమే కొండంత అండ

**- వైద్య కళాశాలను నిర్మించుకోవడం చాలా సంతోషం : కలెక్టర్ అనుదీప్**



*కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

మారుమూల ప్రాంతాలున్న మన జిల్లాకు ప్రభుత్వ వైద్యమే కొండంత అండని, వైద్య కళాశాల నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో వైద్య కళాశాల తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాకు ప్రజలు వైద్య సేవలు కోసం హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, వైద్య కళాశాల ఏర్పాటు వల్ల మన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. 2016వ సంవత్సరంలో జిల్లా నూతన జిల్లా గా ఆవిర్భవించిన, అనతికాలంలోనే మన జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషమని అన్నారు. రహదారులు భవనాల శాఖ ఈఈ భీమ్లా పర్యవేక్షణలో అనతికాలంలోనే భవనాలు నిర్మించుకున్నామని రోడ్లు భవనాల శాఖ అధికారులను, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీని అభినందించారు. కళాశాల నిర్మాణానికి స్థలం ఇచ్చినందున కేఎస్ఎం కళావాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి సేవ చేసేందుకు వైద్య వృత్తిని ఎన్నుకున్నారని, విద్యార్థులు ఆణిముత్యాలని కొనియాడారు. అధ్యాపకులు విద్యార్థులకు నాలెడ్జిని పెంపొందించే విధంగా విద్యాబోధన చేయాలని ఆయన సూచించారు. వైద్య కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.42 కోట్లను మంజూరు చేసిందని, 30 ఎకరాల సువిశాల ప్రదేశంలో ఈ కళాశాల నిర్మాణం చేపట్టామని, 4 బ్లాకుల్లో 44 తరగతి గదులున్నాయన్నారు., ఈ ఏడాది జాతీయ మెడికల్ కౌన్సిల్ , నీట్ ద్వారా మొత్తం 150 మంది విద్యార్థులకు ఈ కళాశాలలో అడ్మిషన్లు కల్పించనున్నామని అన్నారు. ఇప్పటి వరకు 92 మంది విద్యార్థులు జాయిన్ అయినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనాలు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ శ్రీధర్, శ్రీకాంత్, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ , వైస్ చైర్మన్ దామోదర్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసలీల్దార్ రంగాప్రసాద్ పాల్గొన్నారు.

# బాలికలు క్రీడల్లో రాణించాలి : ఎస్పీ డాక్టర్ వినీత్

**-క్రీడలకు ఎంతగానో ప్రోత్సాహం : ఐటిడిఏ పీవో**

**-విజయవంతంగా ముగిసిన గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి క్రీడలు**




*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థ ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన బాలికల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. సాయంత్రం జరిగిన క్రీడల ముగింపు వేడుకకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్, భద్రాచలం ఐటిడిఏ పీఓ గౌతమ్ పోట్రూ ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ముందుగా భద్రాచలం గిరిజన గురుకులంకు చేరుకున్న ఎస్పీ, ఐటీడీఏ పీఓలకు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ.. బాలికలు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. దేశానికి చెందిన ఎంతో మంది యువతులు వివిధ క్రీడా పోటీల్లో రాణించి ఉన్నత స్థానాల్లో నిలబడ్డారని గుర్తు చేశారు. ప్రణాళిక బద్ధంగా క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఐఏఎస్ మాట్లాడుతూ.. క్రీడలు అభివృద్ధి కోసం ఎంతగానో ప్రోత్సహం అందజేస్తున్నామని తెలిపారు. ఇటువంటి అవకాశాలను బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గిరిజన గురుకుల రాష్ట్రస్థాయి క్రీడల విజయవంతంకు సహకరించిన ప్రతి ఒక్కరికి పీఓ అభినందనలు తెలిపారు. సొసైటీ స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా క్రీడల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాట్లు తెలిపారు. తద్వారా విద్యార్థినిల క్రీడా ప్రమాణాలు పెంపొందుతున్నాయని తెలిపారు. భద్రాచలం ఐటిడీఏ ఏపీవో జనరల్, ఆర్‌సీఓ హెచ్ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి క్రీడలకు హాజరైన బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. క్రీడల సక్సెస్‌కు దోహదపడిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్‌సిఓ లక్ష్మయ్య, వరంగల్ ఆర్‌సిఓ డి.ఎస్,వెంకన్న, జయశంకర్, భూపాలపల్లి జిల్లా ఆర్సిఓ ఏవి.రాజ్యలక్ష్మి, మహబూబ్‌నగర్ ఆర్సిఓ నాగార్జున, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, గేమ్స్ ఇన్చార్జి జి.మాధవి, మణుగూరు గురుకులం ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి, ఇవ్వడం ప్రిన్సిపాల్ అరుణశ్రీ, దమ్మపేట ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, సింగరేణి కాలేజి ప్రిన్సిపాల్ వై.గామయ్య, గండుగలపల్లి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మెగా ఛాంపియన్‌గా జోన్-3 భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థ ప్రాంగణంలో గేమ్స్ అండర్-19,17,14 ఛాంపియన్‌షిప్ కూడా జోన్-3కి లభించింది. అథ్లెటిక్స్ అండర్ 14,17,19 విభాగంలో కూడా జోన్-3కి ఛాంపియన్‌షిప్ లభించింది. అథ్లెటిక్స్ వ్యక్తిగత ఛాంపియన్షిప్ అండర్ 14లో ఇందు భద్రాచలం, అండర్ 17 విభాగంలో తేజశ్రీ భద్రాచలం, అండర్ 19 విభాగంలో హరిత ఎల్లారెడ్డిపేట పొందారు.



